**నగరనిజం**
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com | అక్షరనిజం నగరనిజం | తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం


సంపుటి : 12 | సంచిక : 328 | రంగారెడ్డి | ఎడిటర్ : ఏలె. పురుషోత్తం | 15 శనివారం,ఫిబ్రవరి,2025 | పేజీలు : 4+ | ₹ 3

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## జన్మిక డెవలపర్స్ సేల్స్ అచీవ్మెంట్ సందర్భంగా వి. కృష్ణ చారి కొత్త కారు కొనుగోలు



హైదరాబాద్/ ఎల్బీనగర్/నగరనిజం : జన్మిక డెవలపర్స్ సంస్థ ప్రధాన కార్యాలయంలో సేల్స్ అచీవ్మెంట్‌ను ఘనంగా నిర్వహించారు. సంస్థ ఎండి రాజశేఖర్ నేతృత్వంలో సేల్స్ విభాగంలో విశేషంగా రాణించిన వి. కృష్ణ చారి మైలురాయిగా నిలిచారు. ఈ సందర్భంగా మారుతి షోరూంలో ఎటిగా కొత్త కారును కొనుగోలు చేశారు. అనంతరం జన్మిక డెవలపర్స్ యండి.రాజశేఖర్ మాట్లాడుతూ....జన్మిక డెవలపర్స్ సంస్థ మార్కెటింగ్ రంగంలో ఉన్నవారికి మంచి భవిష్యత్తు అవకాశాలను కల్పిస్తుందని, ఉద్యోగులకు అన్ని విధాలుగా తోడ్పాటు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే, సేల్స్ అచీవ్మెంట్‌లో భాగంగా వి.కృష్ణ చారి కొత్త కారు కొనుగోలు చేయడం హర్షణీయమని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో రవీందర్ రెడ్డి, రమేష్ లింగం, ఉషారాణి సహా కుటుంబ సభ్యులు, మార్కెటింగ్ స్టాప్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కుల పంపిణీ



అబ్దుల్లాపూర్ మెట్ / నగరనిజం : ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి చొరవతో అబ్దుల్లా పూర్ మెట్ మండలం కుత్బుల్లాపూర్ గ్రామానికి చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ (ఎంపీటీసీ) భీమగౌని భాస్కర్ గౌడ్, సుర్వి ప్రవీణ్ గౌడ్ పాల్గొని లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో ప్రజలకు అవసరమైన ఆర్థిక సహాయం అందుతున్నదని, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఈ నిధులు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను మరింత మందికి చేరువ చేసేందుకు నిరంతరం కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు.


## తప్పిపోయిన భాబు అఖిల్‌ను నానమ్మకు అప్పగించిన తూప్రాన్ పోలీసులు



మెదక్ బ్యూరో/ నగర నిజం: తూప్రాన్: వివరాల్లోకి వెళితే మెదక్ జిల్లా తూప్రాన్ పోలీస్ స్టేషన్ పరిధిలో రాత్రి గస్తీ నిర్వహిస్తుండగా నిర్మల్ నివాసుడైన బాలుడు అదిలాబాద్ నుండి ట్రైన్ లో తప్పిపోయి మా రాష్ట్ర లేదా హైదరాబాద్ వెళ్లాలో తెలియక ట్రెయిన్ దిగాగా దాన్ని గమనించిన తూప్రాన్ ఎస్ హెచ్ ఓ శివానందం, ఎస్ఐ 2 యాదగిరి, ఎస్ఐ జ్యోతి మరియు ఏఎస్ఐ లక్ష్మీ ఆధ్వర్యంలో తప్పిపోయిన బాలుడు అఖిల్ ను తిరిగి వాళ్ళ నాన్నమ్మకు అప్పగించడం జరిగిందని. నానమ్మ మీడియాతో మాట్లాడుతూ తప్పిపోయిన బాలుడికి తల్లిదండ్రులు లేరని కృషితో అప్పగించినందుకు పోలీసు సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## చేగూర్ సాయిబాబా దేవాలయ 16వ వార్షికోత్సవ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఆవుల శివశంకర్

- సాయిబాబా ఆలయం ఆవరణలో అన్నదాన కార్యక్రమం ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్





షాద్నగర్ ప్రతినిధి ఫిబ్రవరి 14 నగర నిజం నందిగామ మండలం చేగూర్ గ్రామంలో మాజీ వార్డ్ నెంబర్ ఆవుల అనసూయ, నరసింహ దంపతుల కుమారుడు ఆవుల శివశంకర్, మరియు పూజారులు కర్ణాకర్, మల్లికార్జున్, ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎంపీపీ ప్రియాంక శివ శంకర్ గౌడ్, మాజీ ఎంపీపీ ప్రియాంక హాజరై సాయిబాబా దేవాలయ16వ వార్షికోత్సవము సందర్భంగా సాయిబాబా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్, నిర్వహించారు, మాజీ వార్డు నెంబర్ ఆవుల అనసూయ నరసింహ దంపతుల కుమారుడు ఆవుల శివశంకర్ సమక్షంలో ఆలయం ఆవరణలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదానం ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్ కలిసి వార్షికోత్సవ సందర్భంగా భక్తులు అందరికీ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు మామిళ్ళ పాండయ్య, గురు రాజరావు, రజినిత వీరేందర్ గౌడ్, కొమ్ము కృష్ణ, కావలి కృష్ణ, సింగిల్ విండో డైరెక్టర్ సిఎటి మల్ రెడ్డి, మాజీ డైరెక్టర్ మల్ రెడ్డి, మాజీ సర్పంచులు కుమారస్వామి గౌడ్, జేట్ట శ్రీశైలం, మాజీ వార్డ్ నెంబర్లు ఎం భాస్కర్ గౌడ్, పెబ్బే శ్రీశైలం, పబ్బే రవితేజ, ఎల్ రవి గౌడ్, గుండాల వేణుగోపాల్, కావలి భీమయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎం రాములు గౌడ్, పసుల బుచ్చయ్య, మంకాల శ్రీశైలం, ఎం రాజు గౌడ్, ఎం శ్రీనివాస్ గౌడ్, అంజన్ గౌడ్, అన్నారు నరసింహ గౌడ్, ఏం యాదగిరి గౌడ్, ఏ కృష్ణయ్య, జాలగూడెం రాజు, గునుగుర్తి రాజశేఖర్, టీచర్ పాండు, నరేందర్, డాక్టర్ రాజు గౌడ్, పసుల పాండు, ఆవుల బుగ్గేష్, కొత్తూరు రాజు, గ్రామస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఫాతిమాపూర్ గ్రామంలో బోర్లు డ్రిల్లింగ్ ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్



షాద్నగర్ ప్రతినిధి ఫిబ్రవరి 14 నగర నిజం కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని ఫాతిమాపూర్ గ్రామంలో కొంతకాలంగా సిసి రోడ్ తవ్వకాల్లో మిషన్ భగీరథ లైన్ పాడవడంతో తాగునీటి సమస్యతో బాధపడుతున్నారు. ఈ విషయాన్ని ఫాతిమాపూర్ గ్రామ ప్రజలు మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఆయన ఫాతిమాపూర్ కు బోరు మోటర్ ఇంజన్ పంపించి బోరు వేయించిన మున్సిపల్ చైర్మన్ లావణ్య దేవేందర్ యాదవ్,ఈ కార్యక్రమంలో కమిషనర్ బాలాజీ, కౌన్సిలర్ బ్యాగరీ ప్రసన్నలత యాదయ్య,నాయకులు మెండే కృష్ణయ్య యాదవ్,ఆల్విన్ రెడ్డి, దిలిప్ రెడ్డి,లూథ్ రెడ్డి,బాల్ శివ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పీఎంశ్రీ నిధుల సద్వినియోగంతో పాఠశాలల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు: నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



నాగర్ కర్నూల్ జిల్లా ఫిబ్రవరి 14 (నగర నిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) శుక్రవారం ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి పీఎంశ్రీ పథకం కార్యక్రమంలో భాగంగా పలు అభివృద్ధి పనుల ప్రారంభానికి విడుదలైన మొదటి విడత నిధులపై జిల్లాల కలెక్టర్లతో హైదరాబాదు నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశాన్ని నిర్వహించిన రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి డాక్టర్ యోగితా రానా, నాగర్ కర్నూల్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి హాజరైన బాదావత్ సంతోష్, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి మాట్లాడుతూ.. పీఎంశ్రీ పథకంకింద అభివృద్ధి పనుల కోసం కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన మొదటి విడత నిధులను త్వరగా వినియోగించి, ఎంపికైన పాఠశాలల్లో వారంరోజుల వ్యవధిలో అభివృద్ధి పనులను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపరిచేందుకు అవసరమైన మౌలిక వసతులు, స్మార్ట్ క్లాస్‌రూమ్‌లు, లైబ్రరీలు, ల్యాబ్‌లు, క్రీడా సౌకర్యాలు, తాగునీటి సదుపాయాలు కల్పించాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ... జిల్లాలోని పాఠశాలల అభివృద్ధికి పీఎంశ్రీ నిధులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో పీఎంశ్రీ పథకానికి ఎంపికైన 27 పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, గార్డెనింగ్, విద్యుత్ శక్తి సౌకర్యం, లైబ్రరీ, పరిసరాల పరిశుభ్రత, అంశాల పై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని త్వరిత గతినపూర్తి చేయాలని, వీటి అభివృద్ధికి మొత్తం రూ. 3.89 కోట్లు విడుదల అయ్యాయని, ఈ నిధులను పూర్తిగా వినియోగించి, పాఠశాలల్లో అన్ని రకాల మౌలిక వసతులను అందుబాటులోకి తేవాలని అధికారులకు సూచించారు. పీఎం శ్రీ పథకం ద్వారా స్మార్ట్ క్లాస్‌లు, ల్యాబ్‌లు, గ్రీన్ ఎనర్జీ ఆధారిత విద్యుత్ సరఫరా, పరిశుభ్రత, మంచినీటి వసతులు తదితర అభివృద్ధి కార్యక్రమాలు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఎంపికైన 27 పాఠశాలల్లో అభివృద్ధి పనులను ప్రారంభించి నిధులను వెంటనే ఖర్చు చేసేలా చర్యలు చేపట్టాలని డీఈఓ రమేష్ కుమార్ ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. రెండో విడత నిధులకు సంబంధించిన వివరాలను ఏప్పటికప్పుడు అంతర్జాలంలో సమర్పించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో మొదటి విడతలో 27పాఠశాలలు ఎంపిక కాబడిన వాటి అభివృద్ధి పనుల వివరాలను ఎప్పటికప్పుడు సమర్పించాలని, పీఎం శ్రీ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి జిల్లా విద్యాశాఖ అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. అభివృద్ధి పనుల ఆలస్యం జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్లు, సంబంధిత అధికారులను ఆదేశించారు.

## వసతి గృహాలలో నాణ్యమైన రుచికరమైన భోజనం అందించాలి

- విద్యార్థులను వార్డెన్లు తమ సొంత పిల్లలుగా భావించాలి
- వసతి గృహాలకు వంట సామాగ్రిని అందించడం అభినందనీయం
- వసతి గృహాల పనితీరు మెరుగుపడేలా కృషి
- శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్





వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 14 నగర నిజం : వికారాబాద్ జిల్లా లో ప్రభుత్వ వసతి గృహాలలో ఉంటున్న విద్యార్థులను వార్డెన్లు తమ స్వంత పిల్లలుగా బావించి వారికీ ఆరోగ్యకరమైన ఆహారం అందించాలని రాష్ర సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. శుక్రవారము కల్లెక్ట్రేట్ కార్యాలయ సమావేశము హాలు నందు జిల్లాలోని 104 , మైనారిటీ, ప్రభుత్వ, గురుకుల వసతి గృహాలకు శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి , జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, గార్లతో కలిసి రూ. 25 లక్షల విలువైన వంట సామాగ్రిని వార్డెన్ లకు పంపిణీ. చేశారు. ఈసందర్భంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ. జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకుని నిధులను సమీకరించి ప్రభుత్వ వసతి గృహాలకు వంట సామాగ్రిని అందించడంఅభినందనీయమన్నారు. ప్రభుత్వ హాస్టల్ లలో వసతుల కల్పనకు ప్రభుత్వం నుంచి నిధులను మంజూరు చేయించడానికి నావంతు కృషి చేస్తానని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అదిక ప్రాధాన్యత ఇస్తూ రాష్ట్ర బడ్జెట్ లో 7శాతంకు పైగా నిధులను విద్యా శాఖకు కేటాయించిందని అన్నారు. ఈవంట సామాగ్రితో వసతి గృహాలలో వంటలు మరింత సులభంగా, పరిశుభ్రంగా చేయడానికి ఉపయోగపడుతాయని, విద్యార్థులకు పౌష్టికాహారం అందుతుందని అన్నారు. ప్రభుత్వ హాస్టళు ్ళ, గురుకులాలలో ఎనిమిది లక్షల మంది వసతి పొందుతున్నారన్నారు. పదేళ్ల తరువాత ప్రజా ప్రభుత్వం వచ్చాక రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు డైట్ చార్జీలు 40%, కాస్మోటిక్ చార్జీలు 200% పెంచుతూ విప్లవాత్మకమైన నిర్ణయం తీసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన భోజనం అందుతుంది. ప్రభుత్వ హాస్టళ్ళలో సన్న బియ్యంతో అన్నం పెడుతున్నారు. మేను ప్రకారం విద్యార్థులకు ఆహార పదార్థాలు సరిగ్గా పెడుతున్నారా లేదా అని పరిశీలించడానికి శాసనసభ్యులు, జిల్లా కలెక్టర్ ఇతర ఉన్నతాధికారులు ప్రభుత్వ హాస్టళ్ళను నిరంతరం తనిఖీ చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని అన్నారు. అన్ని వర్గాల పిల్లలు కలిసి మెలసి చదువుకోవడానికి అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నారన్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చాక మొదటిసారి డీఎస్సీ నిర్వహించి ఉపాధ్యాయ నియామకాలు చేపట్టిందన్నారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థలో పాఠశాలలు, వసతి గృహాలను ఆధునికరించేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపుతున్నారన్నారు. రాష్ర ప్రభుత్వ చీఫ్ విఫ్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ వికారాబాద్ జిల్లాలో ఎస్సీ, ఎస్టీ, బీసీ తదితర 104 వసతి గృహాల్లో రూ. 25 లక్షలతో వంట సామాగ్రి పంపిణీ చేయడం సంతోషకరం. స్పీకర్ ప్రసాద్ కుమార్, కలెక్టర్ సహకారంతో జిల్లాలోని అన్ని ప్రభుత్వ హాస్టల్లో పనితీరు మరింత మెరుగుపడేలా కృషి చేస్తామన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా మంచి భోజనం అందించాలనే ఉద్దేశ్యం తో వంట సామగ్రిని ఏర్పాటు చేయడం జరిగిందని, విద్యార్థులు పరీక్షల సమయంలో అందరూ బాగా చదివి ఉత్తమ పరీక్ష ఫలితాలను సాధించాలన్నారు. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ జిల్లా లో ఉండే ఎస్సి, ఎస్టి, బి సి , మైనార్టీ వసతి గృహాలను తనికి చేయడం జరిగిందని, ముక్యంగా బాలికలకు టైయి లెట్స్ , వాష్ రూమ్స్ ,త్రాగునీరు, ఫ్యాన్లు, లైట్స్ మౌలిక వసతులు సరిగా లేనందున వాటిపై ద్రుష్టి పెట్టి, మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. మొట్ట మొదటి సరిగా వికారాబాద్ జిల్లా లో ఏర్పాటు చేయడము జరిగిందని అన్నారు. ఎస్స, బిసి, ఎస్టి, మైనార్టీ వసతి గృహాలకు ఇడ్లీ పాత్రలు, గ్రైండర్ , కాడా యి , బోగానులు తదితర వంటసామాగ్రిని వర్దేన్లకు పంపిణి చేసారు. ఈ కార్యక్రమమలో అసిస్టెంట్ ట్రిని కలెక్టర్ ఉమా హారతి, అదనాలు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుదీర్, డి ఆర్ డి ఏ శ్రీనివాస్. ఎస్స సంక్షేమ అధికారి మల్లేశం, ఉపేందర్, కమలాకర్ రెడ్డి, రేణుకా దేవి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నాగోల్ డివిజన్‌లో త్రాగునీటి సమస్యలపై సమీక్ష సమావేశం



హైదరాబాద్, ఫిబ్రవరి 14(నగరనిజం) : నగరంలో రాబోయే వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకుని, నాగోల్ విభాగ పరిధిలోని కాలనీల్లో త్రాగునీటి సమస్యలపై హైదరాబాదు మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సేవరేజ్ బోర్డు (హెచ్ఎమ్‌డబ్ల్యూఎస్ఎస్‌బి) కార్యాలయం ప్రశాంత్ నగర్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి నాగోల్ విభాగ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ గారు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, నాగోల్ విభాగ పరిధిలోని పలు కాలనీల్లో నీటి ఒత్తిడి (వాటర్ ప్రెషర్) తక్కువగా ఉండటంతో, రాబోయే వేసవికాలంలో ఈ సమస్య మరింత పెరిగే అవకాశముంది. అందువల్ల, తగిన చర్యలు తీసుకొని నీటి సరఫరాలో ఏ చిన్న ఆటంకం కూడా లేకుండా చూడాలని జలమండలి అధికారులను ఆదేశించారు. ప్రతి కాలనీలో తగిన పరిమాణంలో త్రాగునీరు అందేలా ప్రత్యేకంగా పర్యవేక్షణ చేయాలని సూచించారు. అలాగే, భూగర్భ మురుగు నీటి కాలువ (డ్రైనేజీ) లైన్ల నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి అని స్పష్టం చేశారు. ఇప్పటికే మురుగు కాలువ పనులు పూర్తి చేసిన కాలనీల్లో ప్యాచ్ వర్క్‌లు ( మరమ్మతులు) త్వరగా పూర్తి చేసి, స్థానిక నివాసితులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో ప్రాంతీయ ప్రధాన అధికారి (డిజిఎం) మాధవి, జలమండలి నిర్వహణ అధికారి (మేనేజర్) అర్చన, ప్రేమ్ నగర్, ధనంజయ్ కాలనీ నివాసి మునీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనం నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలి ఏఎస్ఐ ఆంజనేయులు



నారాయణపేట, ఫిబ్రవరి 14,( నగర నిజం):నారాయణపేట జిల్లా కేంద్రంలో సావర్కర్ చౌరస్తాలో నారాయణపేట పోలీసులు ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏ ఎస్సై ఆంజనేయులు మాట్లాడుతూ... ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్ ఉపయోగించాలని, కార్లు నడిపే వారు సీట్ బెల్ట్ తప్పకుండా ధరించాలని, కార్ల అద్దాలకు బ్లాక్ ఫిలిమ్స్ ఉండరాదు అని సూచించారు. వాహనాలు నడిపే సమయంలో వాహనానికి సంబంధించిన ఆర్ సి డ్రైవింగ్, లైసెన్స్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని తెలిపారు. మద్యపానం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడపరాదని లేనియెడల చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. త్రిబుల్ రైడింగ్ లో వాహనాలు నడుపరాదని, రాష్ డ్రైవింగ్ చేయరాదని, మైనర్లు వాహనాలు నడుపరాదని సూచించారు. ఆటోలలో పరిమితికి మించి ప్రజలను విద్యార్థులను ఎక్కించుకోరాదని, రోడ్డు భద్రతా నియమాలు పాటించి రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఏఎస్ఐ తెలిపారు.

# ఎంపీ ఈటల రాజేందర్ ని ఎమ్మెల్యే కె.పి వివేకానందని కలిసి వివాహ ఆహన పత్రిక అందజేసిన ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి యాదగిరి

- ఎంపీ ఈటెల రాజేందర్ కి ఆహాన పత్రిక అందజేస్తున్న ట్రాస్మా రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి యాదగిరి





కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 14,( నగర నిజం): మేడ్చల్ మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ ని శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి ఈనెల 23న తమ కూతురు వివాహ వేడుకకు హాజరుకావాలని వివాహ ఆహ్వాన పత్రిక అందజేశారు ట్రాస్మా రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి యాదగిరి అనంతరం కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ ని కలిసిఈనెల 23వ తేదీ ఆదివారం నాడు కొంపల్లి హైందవ గౌరీక్ కన్వెన్షన్ లో జరిగే తమ కూతురు వివాహానికి, వివాహ ఆహ్వాన పత్రిక ఇచ్చి ఆహ్వానించిన ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి యాదగిరి . అనంతరం వారు స్పందించి తప్పకుండా వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో. రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బోసాని బాలరాజు,బాలకృష్ణ గౌడ్, బిజెపి సీనియర్ నాయకులు భరత్ సింహారెడ్డి, బిఆర్ఎస్ నాయకులు రుద్రా అశోక్ మరియు అంజన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ సమావేశంలో పాల్గొన్న పేట ఎమ్మెల్యే చిట్టెం పరిణికా రెడ్డి



**నారాయణపేట, ఫిబ్రవరి 14,( నగర నిజం): హైదరాబాదులోని గాంధీభవన్ లో కుల గణన మరియు ఎస్సీ వర్గీకరణ మీద జరిగిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ లో రాష్ట్ర మంత్రులు మరియు సహచర ఎమ్మెల్యేలతో కలిసి పాల్గొన్న నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి తదితరులు పాల్గొన్నారు.**

# ఘరానా మోసగాన్ని పట్టుకున్న మక్తల్ పోలీసులు



నారాయణపేట, ఫిబ్రవరి 14, ( నగర నిజం ): నారాయణపేట జిల్లాలోని మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో గతంలో సుభాని అనే వ్యక్తి కొంత మంది దగ్గర నుండి ఎక్కువ వడ్డీని ఆశ చూపించి, వారితో దాదాపుగా రూ,150కోట్ల రూపాయలని తీసుకొని, ఎగ్గొట్టి మోసం చేశాడు. వారిని కర్నూల్ లో మొన్న పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మక్తల్ నియోజకవర్గానికి చెందిన బాధితులు నేడు పోలీస్ స్టేషన్ లో ఆందోళన చేయగా, బాధితులకు అండగా ఉంటానని హామీ ఇచ్చిన స్థానిక శాసనసభ్యులు డా. వాకిటి శ్రీహరి గారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వంతో మాట్లాడి, సుబాని దగ్గర నుండి అందరు బాధితులకు డబ్బులు అందేలా చూస్తామన్నారు.

# హాయత్‌నగర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మహాజనసభ




హయత్ నగర్, ఫిబ్రవరి 14 (నగర నిజం) : హయత్ నగర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నాడు మహాజనసభ నిర్వహించారు. ఈ సమావేశంలో సంఘానికి చెందిన సభ్యులు తమ భూమి వివరాలను సమర్పించాల్సిన అవసరం ఉందని, వివరాలు అందించని సభ్యులు స్వయం చాలక ద్వారా తొలగించబడతాయి. సభకు అధ్యక్షత వహించిన చామ కృష్ణారెడ్డి మాట్లాడుతూ... సంఘ సభ్యులు తమ భూమి వివరాలను సమర్పించి, సభ్యత్వాన్ని కొనసాగించుకోవాలని కోరారు. భూమిలేని సభ్యుల విషయంలో వారి భూమి వివరాలు పరిశీలించి వారి సభ్యత్వాన్ని కొనసాగించాలని కోరారు. అనంతరం రైతులు మాట్లాడుతూ... కళ్లెం శంకర్ రెడ్డి ( హయత్‌నగర్) మాట్లాడుతూ.... సంఘంలోని సభ్యులు మరణించిన ఎడల వారి సభ్యత్వాన్ని తొలగించాలని సభను ఉద్దేశించి ఆయన మాట్లాడారు ఎల్మెటిబుచ్చిరెడ్డి(మునగనూరు)మాట్లాడుతూ.....భూమిలేని సభ్యుల వివరాలను పరిశీలించి, వారి సభ్యత్వాన్ని రద్దు చేయాలనిఅన్నారు. జోర్కశ్రీరాములు (కుంట్లూరు) మాట్లాడుతూ.... రైతు సభ్యులు తమ భూమి వివరాలను సమర్పించేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. అనంతరం సంఘ ముఖ్య కార్యనిర్వాహక అధికారి డి. మల్లికార్జున్ 2024-25 జమ ఖర్చులు, 2023-24 ఆడిట్ నివేదికను సభ ముందు చదివి వినిపించగా, సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ మహాజనసభలో ఉపాధ్యక్షులు ఢిల్లీ విజయలక్ష్మి ,డైరెక్టర్లు:ముత్యాల రాజశేఖర్, పెట్టిన నరసింహారెడ్డి, వై జగన్మోహన్ రెడ్డి, దోమలపల్లి అంజయ్య, కిన్నెర నర్సమ్మ,,బండ రావిరాల మాజీ సర్పంచ్ కవాడి శ్రీనివాస్ రెడ్డి, చిన్న రావిరాల మాజీ సర్పంచ్ సురుకంటి వనజ శ్రీనివాస్ రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బి.ఎన్. రెడ్డి నగర్‌లో గ్యాస్ సిలిండర్ పేలిన ఘటన

## స్థలాన్ని పరిశీలించిన కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి



బి.ఎన్. రెడ్డి నగర్ /నగరనిజం: బి.ఎన్. రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని వైదేహి నగర్ లో విషాదకర ఘటన చోటు చేసుకుంది. శ్రీ షిరిడి సాయిబాబా ఆలయం పక్కన ఉన్న సాయి శంకర్ నివాసంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగి, గ్యాస్ సిలిండర్ పేలింది. ఈ ఘటన గురించి సమాచారం అందుకున్న కాలనీవాసులు బి.ఎన్. రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి తెలియగానే, ఆయన తక్షణమే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు వ్యాపించడంతో పక్కనే ఉన్న గ్యాస్ సిలిండర్ కు అంటుకుని పేలుడు సంభవించిందని పేర్కొన్నారు. వెంటనే అగ్నిమాపక శాఖకు సమాచారం అందించగా, ఫైర్ ఇంజన్ సిబ్బంది ఘటనాస్థలికి చేరుకొని మంటలను అదుపు చేశారు. అదృష్టవశాత్తూ, ఈ ప్రమాదంలో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు. ప్రమాదంపై సమగ్ర విచారణ చేపట్టాలని, అలాగే నష్టం జరిగిన కుటుంబానికి ప్రభుత్వ సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కార్పొరేటర్ కోరారు. అదేవిధంగా, కాల్ చేసిన వెంటనే స్పందించి మంటలను అదుపు చేసిన అగ్నిమాపక సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రమాదం ప్రజలకు విద్యుత్ మరియు గ్యాస్ వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికగా నిలుస్తోంది. సంబంధిత అధికారుల పర్యవేక్షణలో భవిష్యత్ లో ఇలాంటి ఘటనలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# డ్రగ్స్ అనర్థాలపై అవగాహన సదస్సు




నారాయణపేట,ఫిబ్రవరి 14, ( నగర నిజం ): నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల కేంద్రంలో గల జెడ్పిహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాలలో నేడు "మిషన్ పరివర్తన గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ", "డిస్టిక్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసు నారాయణపేట వారి ఆధ్వర్యంలో నషా ముక్తు భారత్ గురించి పాఠశాల విద్యార్థులకు డ్రగ్స్ వినియోగం-అనర్థాల మీద అవగాహన కలిగించారు. మత్తు పదార్థాలు దాన్ని దుష్పరిణామాలను కమ్యూనిటీ ఎడ్యుకేటర్ శ్రీ లక్ష్మీ కాంత్ గారు వివరించారు. విద్యార్థులు తమ బంగారు భవిష్యత్తుకు బాటలు చిన్ననాటి నుండే వేసుకోవాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, చక్కని క్రమశిక్షణతో చదువుకోవాలని వివరించారు. అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ నరసింహ చారి మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదువుకొని గొప్ప వాళ్లుగా పేరుపొందిన రోజు తమకే కాకుండా పాఠశాలకు మంచి పేరును అలాగే తమ తల్లిదండ్రులకు కూడా మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో నిర్వాహకులు శ్రీ లక్ష్మీ కాంత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహచారి, ఫరీదా సుల్తానా, సుభాషిని, వెంకటమ్మ, సౌభాగ్య లక్ష్మి, సురేష్ బాబు, వెంకటేశ్, రామకృష్ణ, వెంకటేష్, అశోక్ శ్రీనివాస్, రవి మొదలగువారు పాల్గొన్నారు.

# సెలబ్రిటీ క్రికెట్ లీగ్-2025 భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షించిన రాచకొండ కమిషనర్




హైదరాబాద్, ఫిబ్రవరి 14: రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో రెండు రోజుల పాటు జరగనున్న పదకొండవ ఎడిషన్ సెలబ్రిటీ క్రికెట్ లీగ్-2025 టీ20 మ్యాచ్‌ల భద్రతా ఏర్పాట్లను రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు ఐపిఎస్ పర్యవేక్షించారు. సెలబ్రిటీ క్రికెట్ పోటీలు కావడం వల్ల వివిధ భాషలకు చెందిన సినిమా తారలు పాల్గొననున్న ఈ మ్యాచ్‌లను వీక్షించేందుకు భారీ సంఖ్యలో ప్రేక్షకులు వచ్చే అవకాశం ఉన్నందున, ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని పోలీస్ అధికారులకు సూచించారు. ప్రేక్షకులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా బందోబస్తు ఏర్పాట్లు చేయాలని, అలాగే ద్విచక్ర వాహనాలు, కార్ల పార్కింగ్ కోసం విశాల ప్రాంగణంలో ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా పరిసరాల శుభ్రతకు సంబంధించిన కేంద్రప్రభుత్వ స్వచ్ఛభారత్ పథకాన్ని ప్రోత్సహిస్తూ ఏర్పాటు చేసిన హోర్డింగ్‌పై కమిషనర్ సంతకం చేశారు. రాచకొండ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవడంతో పాటు, ప్రేక్షకులకు సౌకర్యవంతమైన అనుభవాన్ని అందించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అధికారులు వెల్లడించారు.

# మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి సొంత నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్ పార్టీలో చేరిన గ్రామ శాఖ నాయకులు..



ఖమ్మం :ఫిబ్రవరి 14,(నగర నిజం బ్యూరో)కాంగ్రెస్ పార్టీ అసమర్థ పాలన తెలంగాణ ప్రజల భవిష్యత్తుకు పెను ప్రమాదంగా భావిస్తూకాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్ పార్టీలో చేరినట్లు తెలిపిన నాయకులుతెలంగాణ రాష్ట్రానికి శ్రీరామరక్ష కేసీఆర్ పాలనే. బిఆర్ఎస్ ప్రభుత్వం హయంలోనే రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగింది. ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం, తెలంగాణ భవన్ నందు పాలేరు నియోజకవర్గం, తిరుమలయపాలెం మండలం జల్లేపల్లి గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు గాదరి వీరస్వామి, అన్నపర్తి పరశురాం, సురేష్ మరియు 30 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీని విడిచి, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ నాయకులను మరియు బిఆర్ఎస్ పార్టీలో చేరాలని నిర్ణయించుకున్న 30 కుటుంబాలను పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించిన ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ ఈ కార్యక్రమంలో తిరుమలయపాలెం మండలం అధ్యక్షుడు బాషబోయిన వీరన్న రూరల్ బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు బెల్లం వేణు, దీవల శ్రీనివాసరావు, పోట్ల జగదీష్, పోట్ల నాగేశ్వరరావు, అనపర్తి ఉప్పలయ్య, అన్నపర్తి ఎల్లయ్య, సందర బోయిన పాపారావు, ఇండ్ల సురేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఓటిఎస్‌ను రైతులు సదినియోగం చేసుకోవాలి

- ధన్వాడ సింగల్ విండో ఛైర్మన్ వై.వెంకట్రామారెడ్డి



నారాయణపేట, ఫిబ్రవరి 14, ( నగరనిజం): సంఘాలలో రైతులు రుణాలు తీసుకున్న వారు వన్ టైం సెటిల్మెంట్ కోవాలని ధన్వాడ మండల సింగల్ విండో చైర్మన్ వై వెంకట్రామారెడ్డి కోరారు. శుక్రవారం ధన్వాడ మండల కేంద్రంలోని రైతుల సమావేశాన్ని నిర్వహించారు. 15వ తేదీలోపు వన్ టైం సెటిల్మెంట్ను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ద్వారా రుణాలు తీసుకున్న రైతులు వన్ టైం సెటిల్మెంటు సహకారాన్ని సహకరించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో డైరెక్టర్లు ధన్వాడ సింగల్ విండోస్ సీఈవో వెంకట రాములు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ నాయకుడు సంజీవరెడ్డి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన డాక్టర్ మెతుకు ఆనంద్



మర్పల్లి/నగరనిజం: మర్పల్లి మండలం వీర్లపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు, మాజీ గ్రామ కమిటీ అధ్యక్షుడు సంజీవరెడ్డి అమ్మ మరణించడంతో, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేయడానికి వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ శుక్రవారం వారి నివాసానికి వెళ్లాడు. ఈ కార్యక్రమంలో మర్పల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, మాజీ వైస్ ఎంఎంపి అంజయ్య గౌడ్, మాజీ సర్పంచులు జైపాల్ రెడ్డి, సుధాకర్ గౌడ్, అనిల్, గ్రామ కమిటీ అధ్యక్షుడు వీరయ్య, మాజీ వార్డు మెంబర్లు జైపాల్, రాములు, ఇతర పార్టీ నాయకులు పెంటా రెడ్డి, విట్టల్ రెడ్డి, తిరుపతిరెడ్డి, రాములు గౌడ్, కిష్టయ్య యాదవ్, నారాయణ, శ్రీనివాస్, బక్కయ్య తదితరులు పాల్గొన్నారు. సంజీవరెడ్డి కుటుంబ సభ్యులను ఓదార్చి, వారు ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చిన నేతలు, కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# హయత్‌నగర్‌లో మొదటి రోజున ఘనంగా రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ వేడుకలు



హయత్‌నగర్ ఫిబ్రవరి, 14 ( నగర నిజం): హయత్‌నగర్ మండల్ ఆఫీస్ ఆవరణలో రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమాలు శుక్రవారం నాడు అత్యంత వైభవంగా నిర్వహించారు. భక్తుల సమక్షంలో వేడుకలు అంగరంగ వైభవంగా సాగాయి.
ఉదయం మండప పూజ, హోమాలు, యంత్ర జపాలతో మహోత్సవ వేడుకలు ప్రారంభమయ్యాయి. అనంతరం సాయంత్రం హోమంలో ధాన్యాధివాసము, వస్త్రాధివాసము, పుష్పాదివాసము, ఫలాదివాసము, క్షీరాధివాసము తదితర శాస్త్రోక్త కార్యక్రమాలు నిర్వహించారు. హారతి, మంత్రపుష్పం అనంతరం తీర్థప్రసాద వితరణ నిర్వహించి భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు.ఈ వేడుకల్లో భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని మాత రేణుక ఎల్లమ్మను భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు విజయవంతంగా మహోత్సవాన్ని నిర్వహించేందుకు కృషి చేశారు. ఈ కార్యక్రమంలోరేణుక ఎల్లమ్మ దేవాలయ కమిటీ కార్యవర్గ సభ్యులు ముఖ్య సలహాదారులు కళ్లెం శంకర్ రెడ్డి, సలహాదారులు ఉగాది పెద్ద ఎల్లప్ప, గౌరవ అధ్యక్షులు పారంద స్వామి, అధ్యక్షులు ఎర్ర రవీందర్, ఉపాధ్యక్షులు జోరాల నాగభూషణం, దేశం ముత్యం శ్రీకాంత్,ప్రధాన కార్యదర్శి దాసరిమోని కృష్ణ, కోశాధికారి పిట్టల జంగయ్య, ఉప కార్యదర్శి వంజరి నరసింహ, ఉపకోశాధికారి క్యాదాసు సతీష్, సాంస్కృతిక కార్యదర్శి ఓరుగంటి రవిబాబు,కార్యవర్గ సభ్యులుగా చెన్నగోని శ్రీనివాసు, పారంద కృష్ణ, సాంస్కృతిక బుట్టి శివకుమార్, కార్యవర్గ సభ్యులు పారంద సత్యనారాయణ, సాంస్కృతిక కార్యదర్శి జోరాల నాగరాజు, ప్రచార కార్యదర్శి బదుగు మార్కండేయ, ప్రచార కార్యదర్శి శివరాత్రి మధు, సహాయ కోశాధికారి కొమ్ము శ్రీధర్, సాంస్కృతిక కార్యదర్శి బండారి సురేష్ యాదవ్, కార్యవర్గ సభ్యులు బట్టీల బాల మహేందర్, వంజరి శ్రీనివాసు, పురోహితులు జనమంచి శేఖర్ శాస్త్రి ,కమిటీ సభ్యులు,భక్తులు, కాలనీవాసులు, స్థానిక నాయకులు,మహిళలు, పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేశారు.

# కార్యదర్శిని దూషించిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి.



- మహేశ్వరం మండల్ పంచాయతీ కార్యదర్శుల డిమాండ్

మహేశ్వరం, ఫిబ్రవరి 14 (నగరనిజం) :మహేశ్వరం మండలం నాగిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ నీ దూషించిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని మహేశ్వరం మండలం పంచాయతీ కార్యదర్శులు డిమాండ్ చేశారు. నాగిరెడ్డిపల్లి గ్రామంలో బోరు మోటర్ విషయమై గ్రామానికి చెందిన కొత్తపల్లి సిద్దులు అనే వ్యక్తి పంచాయతీ కార్యదర్శి నీ ఫోన్ లో అసభ్య పదజాలం తో దూషించిందేకాక గ్రామ పంచయతి కార్యలయం లోకి వచ్చి అసభ్య పదజాలంతో దుర్భాషలడి కార్యదర్శి విధులకు ఆటంకం కలిగించాడాని నాగిరెడ్డిపల్లి పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ శుక్రవారం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. పంచాయతీ కార్యదర్శిని దూషించిన వ్యక్తిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో విధులను బహిష్కరిస్తామని హెచ్చరించారు. చట్ట ప్రకారం కొత్తపల్లి సిద్దులుని కఠినంగా శిక్షించాలని పంచాయతీ కార్యదర్శులు డిమాండ్ చేశారు.

# ఘనంగా పాదపూజ కార్యక్రమం



నారాయణపేట,ఫిబ్రవరి 14, ( నగర నిజం ):శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాల సమస్త భూమికంటే బరువైనది తల్లి.... ఆకాశం కన్నా ఉన్నతుడు తండ్రి. ఒక్కసారి తల్లిదండ్రులకు నమస్కరిస్తే గోవును దానం చేసిన ఫలం దక్కుతుంది. సత్యం తల్లి...జ్ఞానం తండ్రి. పదిమంది ఉపాధ్యాయులకంటే ఆచార్యుడు గొప్పవాడు. వందమంది ఆచార్యులకంటే తండ్రి గొప్పవాడు. ఆ తండ్రికంటే వేయి రెట్లు గొప్పది జన్మనిచ్చిన తల్లి. వారికి సేవ చేస్తే ఆరుసార్లు భూప్రదక్షిణ, వెయ్యిసార్లు కాశీయాత్ర, వందసార్లు సముద్ర స్నానం చేసిన ఫలమూ దక్కుతాయి. మాతృదేవోభవ, పితృదేవోభవ అంటే తల్లిదండ్రులు దేవుళ్లతో సమానం. జన్మనిచ్చి ఇంతటి వారిని చేసిన తల్లిదండ్రులకు ఏమిచ్చిన రుణం తీర్చుకోగలం. ప్రత్యక్షదైవాలైన వారిని వదిలేసి కనిపించని దేవుడి కోసం గుళ్లు, గోపురాల చుట్టూ తిరుగుతాం. పూజించకపోయినా పర్వాలేదు గానీ వారి ఆదరించాలని అయ్యవారు తెలియజేశారు.నారాయణపేట జిల్లాలోని సరస్వతీ శిశు మందిరం ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఈ రోజు తల్లిదండ్రులకు పాదపూజ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యాపీఠం నారాయణ పేట జిల్లా అధ్యక్షులు గోపాన్ బాయి బాలరాజు మాట్లాడుతూ ఎన్నో కష్టాలు పడి తల్లిదండ్రులు పెంచి పెద్ద చేస్తే ఉన్నత స్థితికి చేరగానే పిల్లలు వారిని మరిచిపోతున్నారని ఆయన అవేదన వ్యక్తం చేశారు. జన్మనిచ్చిన తల్లిదండ్రులకు సేవ చేయలేనివాడు సృష్టిలోని ఆలయాలన్నింటినీ దర్శించుకున్నా పుణ్యం లభించదని తెలిపారు. ఇంట్లో ఉండే దేవతలను పూజించాలన్నారు. ఈ కార్యక్రమానికి విభాగ్ విద్వత్ పరిషత్ కన్వీనర్ శ్రీ లక్ష్మయ్య గౌడ్ గారు పాఠశాల ప్రధానాచార్యులు శ్రీ దత్తు చౌదరి గారు, పోషకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అనుమానాస్పద స్థితిలో 16 గొర్రెలు,మేకలు మృతి



ఖమ్మం :ఫిబ్రవరి 14, (నగర నిజం బ్యూరో )ఎదులాపురం మున్సిపాలిటీ,వరంగల్ క్రాస్ రోడ్, ఆటో నగర్ నందు గుర్రలపాడు కు చెందిన గొర్రెలు కాపర్లు అయిన బుర్ర.వెంకన్న,దొడ్డ.ఉపేందర్,దొడ్డ.వీరభద్రమ్ లు గత 10 సంవత్సరాల నుండి గొర్రెలను పెంచుకుంటూ జీవనోపాధి పొందుతున్నారు.రోజు వారీ దినచర్య లో భాగంగా గొర్రెలను మేతకు తోలుకొని వచ్చినారు.మధ్యహాన సమయంలో సుమారు పదహారు గొర్రెలు,మేకల అనుమానాస్పదంగా మృతిచెందాయి.సుమారు 2,40,000/- రూపాయల వరకు నష్టం వాటిల్లిందని గొర్రెలు కాపర్లు వాపోయారు.విషయం తెలుసుకున్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ అక్కడికి చేరుకొని గొర్రెలు కాపర్లను పరామర్శించి, తక్షణమే స్పందించి వెటర్నరీ డాక్టర్ గారికి ఫోన్ చేసి విషయాన్ని తెలియజేసారు.వెంటనే స్పందించిన డాక్టర్ గొర్రెలకు పంచనామా చేశారు.వీటి మృతికి కారణం అయిన అంశాలను రిపోర్ట్ ద్వారా తెలియచేస్తం అన్నారు.ఈ విషయాన్ని మంత్రి గారి క్యాంప్ కార్యాలయ ఇన్చార్జి తుంబురు దయాకర్ రెడ్డి దృష్టికి సురేష్ నాయక్ తీసుకువెళ్లడం జరిగింది.దానికి స్పందించి జరిగిన నష్టం గురించి అడిగి తెలుసుకున్నారు.గొర్రెలు కాపర్ల కు సానుభూతి తెలియజేసారు.వారితో పాటు పాలేరు ఆత్మ కమిటీ డైరెక్టర్ ఎన్.పీ చారి,మధులపల్లి మార్కెట్ డైరెక్టర్ భద్రకాళి,నాయకులు బొల్లం.వెంకన్న,శేష్ రెడ్డి,సత్తార్ మరియు గుర్రలపాడు వాసులు ఉన్నారు

# రాష్ట్రాన్ని క్యాసినో హబ్ గా మార్చిన కేటీఆర్



- కేటీఆర్ కనుసన్నల్లో పోచంపల్లి ఫాం హౌస్ లో దందా.భూక్యా సురేష్ నాయక్

ఖమ్మం :ఫిబ్రవరి 14,(నగర నిజం) బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలంగాణను క్యాసినో హబ్‌గా మార్చాడని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ ధ్వజమెత్తారు.రాష్ట్రంలోని యువతను మత్తులో చిత్తు చేస్తున్నాడని ఆరోపించారు.కేటీఆర్ డ్రగ్స్ తో తెలంగాణను నాశనం చేసి ఆయన బైనామిలకు క్యాసినో,కొల్ల పందాలు అప్పగించాడని విమర్శించారు.శుక్రవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు.కేటీఆర్ భాగస్వామిగా ఎం ఎల్ సి పోచంపల్లి.శ్రీనివాస్ రెడ్డి ఉన్నారని బి ఆర్ ఎస్ హయాంలో వారిద్దరి కనుసన్నల్లో పోచంపల్లి దందా నడిచిందన్నారు.దీని వెనుక పోచంపల్లి కి కేటీఆర్ అండదండలు ఉన్నాయని దాంతోనే పోచంపల్లి ఇలాంటి చట్టవ్యతిరేక పనులు చేస్తున్నారని ఆరోపించారు.బి ఆర్ ఎస్ హయాం లో ఇచ్చిన పెర్మిషన్ల తోనే పోచంపల్లి ఫాం హౌస్ లో గత రెండేళ్లుగా ఈ దందా సాగుతుందని విమర్శించారు.

# ప్రమాదవశాత్తు బావిలో జారిపడి వ్యక్తి మృతి.





(హావేళ్ళి ఘణపూర్ మండలం మెదక్ నగర నిజం ప్రతినిధి) ఫిబ్రవరి 14. మెదక్ జిల్లా హావేళ్ళి ఘణపూర్ మండలం శమ్నాపూర్ గ్రామంలో శుక్రవారం రోజు కుమ్మరి పోచయ్య తండ్రి దుర్గయ్య ఉదయం 9:00 గంటల సమయంలో వారి పోలం దగ్గరకు అతని కుమారుడు జస్వంత్ తో కలిసి బావి దగ్గరకు వేళ్ళిన్నాడు.అక్కడ బావిలో ఉన్న మోటార్ నడవకపోవడం తో పోచయ్య బావిలోకి దిగుతుండగా అతను బావిలోకి జారి పడిపోవడం జరిగింది.అక్కడే ఉన్న అతని కుమారుడు జస్వంత్ ఎంతసేపు కనిపించగా పోగా వాళ్ళ చిన్న నాన్న కి ఫోన్ చేసి చేప్పగానే వారి కుటుంబ సభ్యులు బావి దగ్గరకు వెళ్ళి చూడగా అప్పటికే మరణించాడు.ఈ విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడకు వచ్చి బావి పడి ప్రమాదవశాత్తు చనిపొయిన వ్యక్తి ని బావిలో నుండి తీపించి పోస్టుమార్టం కు మెదక్ ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు.ప్రమాదవశాతు బావిలో జారిపడి మరణించిన వ్యక్తి కి భార్య పుష్ప ఒక కుమారుడు ఒక కుమార్తె ఉన్నారు.

# త్రాగునీటి ఎద్దడి రాకుండా చర్యలు చేపట్టాలి

- వేసవి కాలంలో త్రాగునీటి సమస్యలు లేకుండా చూడాలి
- లీకేజీ మరమ్మతులపై ప్రత్యేక దృష్టి సారించాలి
- నీటి ఎద్దడి నివారణకు కృషి చేయాలి
- అధికారులకు జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఆదేశాలు



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 14 ( నగరనిజం ) : రానున్న వేసే కాలంలో త్రాగునీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనం సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి త్రాగునీటి సరఫరాపై సంబంధిత ఏఈలు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో మిషన్ భగీరథ గ్రిడ్ ఇంట్రా త్రాగునీటి సరఫరాలో భాగంగా చేపట్టిన పనులు ప్రస్తుతం నీటి సరఫరా జరుగుతున్న ఆవాసాలు వాటర్ స్టోర్స్ ఇబ్బందులు తదితర అంశాలపై కలెక్టర్ డివిజన్ వారీగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... రాబోయే వేసవి కాలంలో నీటి సరఫరా సమస్యలు ఎక్కడ ఉత్పన్నమవుతాయో గుర్తించి పరిష్కారానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వెంటనే చర్యలు చేపట్టాలని అన్నారు. ఇంటిలో లీకేజీ మరమ్మతులు ఏమైనా ఉంటే వాటిపై దృష్టి పెట్టి ఎక్కడ త్రాగునీటి సరఫరాలో సమస్యలు రాకుండా చూడాలని అధికారులకు సూచించారు. గ్రామ పంచాయతీ పరిధిలో ప్రస్తుత నిధులతో పైప్ లైన్లు చిన్న చిన్న మరమ్మత్తులు చేయించి నీటి ఎద్దడిని నివారించాలని తెలిపారు. రాబోయే వేసవిలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా ప్రణాళిక బద్ధంగా పని చేయాలని సూచించారు. గ్రామాల్లో ఓవర్ హెడ్ ట్యాంకుల ద్వారా నివాస ప్రాంతాలకు త్రాగునీరు అందే విధంగా పనులు చేపట్టాలని అన్నారు. ముఖ్యంగా నీటి పంపులు, మోటర్లు, వాల్స్ లు పైపులకు సంబంధించి మరమ్మతులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఎక్కడైతే సమస్యలు ఉన్నాయో ఆయా గ్రామాలు నీటి సరఫరా అధికారులు సందర్శించి అందుకు కావలసిన ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో నీటి సరఫరా గావించాలని తెలిపారు. సమావేశంలో మిషన్ భగీరథ ఇఇ రాజేశ్వర్, ఏఇలు, డిఇలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై సమరశీల పోరాటాలు

- అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి
- బలవంతపు భూ సేకరణ నిలిపివేయాలి
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ జాన్ వెస్లీ
- ఇబ్రహీంపట్నంలో సీపీఐ(ఎం) విస్తృతస్థాయి సమావేశం





ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 14 ( నగరనిజం ) : ప్రజా సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. ఫార్మాసిటీని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. బలవంతపు భూ సేకరణ ఆపాలన్నారు. ఫార్మా బాధితులకు న్యాయం చేయాలన్నారు. శుక్రవారం ఇబ్రహీంపట్నంలోని పాషా,నరహరి స్మారక కేంద్రంలో సీపీఐ(ఎం) రంగారెడ్డి జిల్లా విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఇట్టి సమావేశానికి సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ... ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. అధికారంలోకి రాక ముందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ఫార్మాసిటీ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. బలవంతపు భూసేకరణను నిలిపివేసి, ఫార్మాసిటీ పై హైకోర్టు ఇచ్చిన తీర్పును రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలన్నారు. పేదలకు ఇంటి పట్టాలన్నారు. రామోజీ ఫిలింసిటీలో ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కప్పపహాడ్ గ్రామంలో 98 ఎకరాల బినామీ భూమిని పేదలకు పంచాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన వారికి ఇవ్వాలన్నారు. ఎస్సీ వర్గీకరణను ఆహ్వానిస్తున్నామని, కానీ ఎస్సీ వర్గీకరణ చట్టం తీసుకురావాలన్నారు. జనాభా ప్రకారం ఎస్సీ వర్గీకరణ చేయాలన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధి చూపించాలన్నారు. దేశవ్యాప్త కులగణన బీజేపీ మోడీ ప్రభుత్వం చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కాడిగల్ల భాస్కర్, సామెల్, రామచందర్, నరసింహ,కందుకూరి జగన్, జగదీష్, జిల్లా నాయకులు జంగయ్య, అలంపల్లి నరసింహ, బుగ్గరాములు, పి.జగన్, బాలరాజ్, దేవేందర్, పెంటయ్య, శేఖర్, సీపీఐ(ఎం) నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జీఓ నెం.81 ప్రకారం 61సం. వయస్సు పై బడిన విఆర్ఎల వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలి

- బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు,రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య



హైదరాబాద్ ఫిబ్రవరి 14 (నగరనిజం న్యూస్ ) జీఓ నెం.81 ప్రకారం 61సం. వయస్సు పైబడిన విఆర్ఎ ల వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు,రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్యతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ప్రెస్ క్లబ్ లో మెడియా సమావేశం లో నిరుద్యోగుల జైవిసి చైర్మన్ నీల వెంకటేష్, విఆర్ఎ జేఏసీ అధ్యక్షులు ఆంజనేయులు తో కలిసి మాట్లాడారు. 2020 సెప్టెంబర్ 9న గత ప్రభుత్వం అసెంబ్లీలో విఆర్ఎలకు పేస్కేల్, వారసులకు ఉద్యోగాలు ఇస్తామని ప్రకటించిందని,ఆ హామీలను అమలు చేయాలని విఆర్ఎలు రాష్ట్రవ్యాప్తంగా 80 రోజుల పాటు దీర్ఘకాలిక సమ్మె పోరాటం ఫలితంగా గత ముఖ్యమంత్రి రెవెన్యూ అధికారుల సమక్షంలో విఆరి జెఏసితో చర్చలు జరిపి జీఓ నెం.81, 85లను విడుదల చేసిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 20,555 మంది విఆర్వోల్లో డిగ్రీ చదివిన వారిని జూనియర్ అసిస్టెంట్స్. ఇంటర్ చదివిన వారిని రికార్డు అసిస్టెంట్స్, పదవ తరగతి లోపు చదివిన వారిని ఆఫీస్ సబార్డినేటర్స్, రెవన్యూ శాఖతో పాటు, మున్సిపల్, ఇరిగేషన్, మిషన్ భగీరథ, విద్యా, వైద్య తదితర శాఖల్లో ఉన్న ఖాళీల్లో 16,758 మంది విఆర్ఎలను ప్రభుత్వం సర్దుబాటు చేసిందన్నారు. మిగతా 3,797 మంది విఆర్ఎ వారసులకు ఉద్యోగ ఉత్తర్వులు ఇవ్వకుండా గత 15 నెలలుగా ప్రభుత్వం కాలయాపన చేస్తుందని ఆర్. కృష్ణయ్య విమర్శించారు. గత 15 నెలలుగా గతంలో 20,555 మంది చేసి రెవిన్యూ పనులను ప్రస్తుతం 3,797 మంది విఆర్ఎలు చేస్తున్నారు. వయస్సు పైబడి అనారోగ్యంపాలైనా, తండ్రుల స్థానంలో వారి వారసులు కొందరు విఆర్వోలుగా విదులు నిర్వహిస్తున్నాము. 61 సం.ఎల విఆర్ఎ వారసులకు ఉద్యోగం ఇవ్వడం ఫలితంగా చదువుకున్న యువత, అనుభవం అర్హతలున్నవారు రెవెన్యూ వ్యవస్థలోకి వస్తారు. ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థ బలోపేతం అవుతుంది. వారసత్వ విఆరిల సేవలు రెవెన్యూ వ్యవస్థకు తోడవుతాయి. పైగా వీరికి ఇవ్వడం వలన 3797 మంది నిరుద్యోగులకు ఉద్యగాలు ఇచ్చినట్లు అవుతుందన్నారు. ఈ సమావేశంలో ఆంజనేయులు, అనిల్, శ్రీనివాసులు, రాజు, చందు, స్వరూప, లక్ష్మణ్, గంగమల్లు, హరీష్ ,మన్నెం సాగర్,రాజశేకర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ దేవత ఆలయానికి విద్యుత్ సౌకర్యం



**నారాయణపేట,ఫిబ్రవరి 14, ( నగర నిజం): నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని కురువగేరిలోని మరికల్ గ్రామ శ్రీ శ్రీ శ్రీ దేవత పోచమ్మ తల్లి గుడి దగ్గర లైటింగ్ ఏర్పాటు చేయించి శుక్రవారం వాటిని ప్రారంభించిన బిజెపి యువ నాయకుడు మరికల్ గ్రామానికి చెందిన కుసురు రవి ఆధ్వర్యం లో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కర్లీ నిఖిల్ ఆర్మీ మహేష్ రమేష్ మహేష్ రాఘవేందర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.**

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

## ‘క్యూ’ న్యూస్ ఆఫీసుకు ‘క్యూ’ కడుతున్న బిసి నేతలు, కార్యకర్తలు

- బీసీల రాజ్యాధికారం ఎంతో దూరం లేదు కదలిరండి
- బీసీ ఉద్యమ నాయకుడు బయ్య వెంకటేశ్వర్లు యాదవ్ పిలుపు



హైదరాబాద్ ఫిబ్రవరి 14 (నగరనిజం న్యూస్ )జనగణన నివేదిక అనంతరం బిసి లలో చైతన్యం వెల్లివిరుస్తుంది. ఇ టీవల తీన్మార్ మల్లన్న వరంగల్ లో నిర్వహించిన బహిరంగ సభ , తదనంతరం జరిపిన సమాఅవేశాలు శతపలితాలు ఇస్తున్నాయి. దీ నితో తీన్మార్ మల్లన్న కు చెందిన క్యూ ‘క్యూ’ న్యూస్ ఆఫీసు బీసీ నాయకులు బీసీ కార్యకర్తలు సంతోష వ్యక్తం చేస్తున్న కడుతున్నారు. రోజురోజుకు అన్ని పార్టీల బీసీ నాయకులు బీసీ రాజ్యాధికారం కోసం ఐక్యమవుతున్నారు ప్రతిరోజు క్యూనెస్ ఆఫీస్ కి బీసీ నాయకులు బీసీ కార్యకర్తలు తెలంగాణలో ప్రతి జిల్లా నుండి ప్రతి నియోజకవర్గంలో నుండి మారుమూల గ్రామాల నుండి తండోపతండాలుగా కదిలి వస్తున్నారు. ఈ సందర్బంగా బీసీ ఉద్యమ నాయకుడు బయ్య వెంకటేశ్వర్లు యాదవ్ ‘క్యూ’ న్యూస్ ఆఫీసు బీసీ నాయకులు,కార్యకర్తలను చూసి ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలను చూస్తుంటే అతి తొందరలోనే బీసీ రాజ్యాధికారం వస్తుందన్న ధీ మా వ్యక్తం చేసారు. ఈ క్రమం లో అన్ని కుల సంఘాలు ఊరూరా ఉద్యమించవలసిన సమయం ఆసన్నమైందన్నారు. ఇంకా ఆలోచించకండి మనకు రాజ్యాధికారం వచ్చేవరకు విశ్రమించవద్దని పిలుపు నిచ్చారు. ఇప్పటివరకు ఓట్లు మనవి సీట్లు ఓసీలవి చాకీరు మనది సంపద ఓసీలది బీసీ నాయకులను కార్యకర్తలను ఓసీ నాయకులు ప్రలోభాలకు గురిచేస్తూ విభజించి పాలిస్తారు తస్మా జాగ్రత్త మన బీసీలకు దమ్మున్న నాయకుడు తీన్మార్ మల్లన్న నాయకత్వాన్ని బలపరుస్తూ బీసీలమంతా ముందుకు వెళ్దాం రేపు జరగబోయే ఎమ్మెల్సీ స్థానిక సంస్థల ఎలక్షన్లు మన బీసీ అభ్యర్థులను గెలిపించుకొని సత్తా చాటుదాయం గత 75 సంవత్సరాల నుండి 28 మంది ముఖ్యమంత్రి ఒక్క బీసీ లేకపోవడం శోచనీయం రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో అత్యధిక సీట్లు గెలిచి బీసీ ముఖ్యమంత్రి అన్న తీన్మార్ మల్లన్న చేసుకుందామని బీసీ ఉద్యమ నేత బయ్య వెంకటేశ్వర్లు యాదవ్ పిలుపునిచ్చారు.

## తెలంగాణ రాష్ట్ర సిసిఐ నూతన అధ్యక్షుడిగా మామిడి భీమ్ రెడ్డి నియామకం



హైదరాబాద్ ఫిబ్రవరి 14 (నగరనిజం న్యూస్ )హైదరాబాద్లోని మాసబ్ ట్యాంక్ లో రెడ్ క్రాస్ భవన్ హాలులో జరిగిన వినియోగదారుల సమైక్య రాష్ట్ర సదస్సు లో జాతీయ సి. సి. ఐ చీఫ్ పాటర్న్ డాక్టర్ అనంతశర్మ సీసీఐ సభ్యుల ఏకగ్రీవ తీర్మానం ను ప్రాతిపదికగా తీసుకొని,శుక్రవారం తెలంగాణ రాష్ట్ర సీసీఐ నూతన అధ్యక్షులుగా మామిడి భీమ్ రెడ్డి ఎంపికైనట్టు అధికారికంగా ఉత్తర్వులు విడుదల చేశారు. మామిడి భీమ్ రెడ్డి పింజర్ల గ్రామం, కొత్తూరు మండలం, రంగా రెడ్డి జిల్లాకు చెందినవారు. వీరు గతంలో సేవా కార్యక్రమాలలో 2019- 20 సంవత్సరానికి గాను రాష్ట్రపతి చేతుల మీదుగా గోల్డ్ మెడలను అందుకున్నారు. అంతేకాకుండా గవర్నర్ చేతుల మీదుగా 16 గోల్డ్ మెడల్స్ మరియు 18 సేవా అవార్డులు అందుకున్నారు. ప్రస్తుతం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, హైదరాబాద్ జిల్లా చైర్మన్ గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. రెడ్ క్రాస్ హైదరాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో పేదలకు ఉచిత మెడికల్ క్యాంపులు, రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి, పేదలకు ఉచితంగా మందులు పంపిణీ మరియు ఆపదలో రక్తం అవసరం అయిన సందర్భాలలో ఎంతో మందికి ఆపదలో చేయూతనందించారు. దీంతోపాటు ప్రధానమంత్రి టీవీ ముక్త్ భారత్ అభియాన్ పథకంలో పేదలకు ఆరు నెలల పాటు ఉచితంగా న్యూట్రిషనల్ ఫుడ్ బాస్కెట్ కిట్లను అందించడంలో సహకారం అందించారు. అలాగే మాసబ్ ట్యాంక్ లో ప్రధానమంత్రి భారతీయ జన ఔషధ మెడికల్ షాపు ను త్వరలో ప్రారంభించి పేదల కు తక్కువ ధరలో మందులు అందించనున్నారు. రెడ్ క్రాస్ హైదరాబాద్ జిల్లా శాఖ కార్యాలయంలో బ్లడ్ సెంటర్ ను ఏర్పాటు చేసి తల సేమియా పేషెంట్లకు, గర్భిణీ స్త్రీలకు, అకస్మాత్తుగా జరిగిన ప్రమాదాలతో గాయపడిన వారికి రక్తం అందించనున్నారు. ఇప్పటివరకు సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పనిచేసిన భీమ్ రెడ్డి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ, ఇప్పటినుంచి వినియోగదారుల సంక్షేమం కోసం వారి యొక్క హక్కులను సంరక్షించడం కొరకు రాష్ట్రం మొత్తం మీద 33 జిల్లాల్లో కమిటీలను ఏర్పాటు చేసి వందరోజుల కార్యాచరణను నిర్దేశించుకుని రాష్ట్రమంతా పనిచేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. నా మీద నమ్మకం, భరోసాతో రాష్ట్ర బాధ్యతలు అప్పగించి తెలంగాణ రాష్ట్ర సిసిఐ అధ్యక్షుడిగా నియమించిన జాతీయ చిప్ పాటర్న్ డాక్టర్ అనంత శర్మకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. వీరితో పాటుగా నేషనల్ సిసిఐ ప్రెసిడెంట్ ప్రీతి పాండ్యాకి, ఉప అధ్యక్షులు అరుణ్ కుమార్ కి, సెల్వ రాజు కి, చదలవాడ హరిబాబు కి, నేషనల్ సెక్రటరీ శంకర్ లాల్ చౌరాసి కి, శివపార్వతి కి ధన్యవాదాలు తెలిపారు.

## తెలంగాణ బిషప్ కౌన్సిల్ జిల్లాల కార్యనిర్వాహకుల సభ్యుల నియామకం



హైదరాబాద్ ఫిబ్రవరి 14 (నగరనిజం న్యూస్ )టీబీసీ స్టేట్ కోఆర్డినేటర్ మరియు హెూలీ ప్రిన్స్ గాస్పుల్ మినిస్ట్రీస్ యొక్క వ్యవస్థాపకులు దైవజనులు బిషప్ డాక్టర్ కొమ్ము ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో బిషప్ ఎం ప్రదీప్ కుమార్ సహకారంతో తెలంగాణ బిషప్ కౌన్సిల్ వ్యవస్థాపకులు మరియు అధ్యక్షులు బిషప్ ఆర్ టి రెవరెండ్ డాక్టర్ ఆర్ విక్రమ్ పాల్ మరియు జాయింట్ సెక్రెటరీ ఏసు పాదం సమక్షంలో హైదరాబాద్, సంగారెడ్డి, రంగారెడ్డి ,మేడ్చల్ మరియు వికారాబాద్ యొక్క జిల్లాల అధ్యక్షులను జనరల్ సెక్రెటరీలను ట్రెజరర్లను మరియు జిల్లా ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులను నియమించడం జరిగినది. హెూలీ ఫ్రెండ్స్ గాస్పుల్ మినిస్ట్రీస్ హైదరాబాద్ బీరంగూడ బ్రాంచ్ అమీన్పూర్ మండల్ సంగారెడ్డి డిస్ట్రిక్ట్ నందు జరిగిన ఈ కార్యక్రమంలో టీబీసీ వ్యవస్థాపకులు మరియు అధ్యక్షులు దైవజనులు బిషప్ విక్రమ్ పాల్ అయ్య,టీబీసీ యొక్క విలువలను తెలియపరుస్తూ పలు జిల్లాల నుండి వచ్చిన బిషపులను జిల్లా అధికారులుగా ఎన్నుకోబడిన వారికి టీబీసీ కొరకు మరింతగా కష్టపడాలని దేవునికి మహిమ కరముగా దేవుని చిత్తాన్ని నెరవేర్చే అధ్యక్షులుగా ఏకతాటిగా నిలబడి మన పూర్వకంగా దేవునికి నచ్చే మెచ్చే అధ్యక్షులుగా ఉండాలని అంగీకరించిన వారందరికీ అపాయింట్మెంట్ లెటర్లను అందజేశారు. ఈ కార్యక్రమానికి వచ్చిన పలు జిల్లాల దైవజనులు బిషప్ లు మరియు కమిటీ సభ్యులు టీబీసీ స్టేట్ బాడీ మరియు ఎగ్జిక్యూటివ్ మెంబర్లు తాము టీబీసీ లో ఉండడము ఎంతో సంతోషకరమని ఎవరు గుర్తించలేని మమ్ములను టీబీసీ ద్వారా గుర్తించిన బిషప్ విక్రం పాల్ అయ్యకు మరియు స్టేట్ బాడీ కమిటీవారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమానంతరము అతిథి సత్కారములతో మరియు ఆత్మీయ ప్రేమవిందుతో పాటు చివరి ఆశీర్వాద ప్రార్థనలతో ముగిసినది.

## పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య



హయత్ నగర్/నగరనిజం: హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, హయత్ నగర్ సమీపంలోని కట్ట మైసమ్మ కాలనీ, జీ స్కూల్ వద్ద నివాసం ఉంటున్న సిరికొండ శివాజీ (31) అనే వ్యక్తి ఆర్థిక సమస్యలతో మనోవేదనకు గురై పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు.తేదీ 13.02.2025 రాత్రి సుమారు 8:30 గంటల సమయంలో శివాజీ పురుగుల మందు తాగి దాన్ని గమనించిన అతని భార్య లత వెంటనే 108 అంబులెన్స్కు సమాచారం అందించి ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. అయితే, చికిత్స పొందుతూ శివాజీ మరణించాడని హయత్ నగర్ సీఐ నాగరాజు గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు.సిరికొండ శివాజీకి 10 సంవత్సరాల క్రితం వివాహమయ్యింది. అతనికి భార్య లత, ఇద్దరు పిల్లలు ఉన్నారు. జీవితోపాధి కోసం తొమ్మిది నెలల క్రితం తన కుటుంబంతో కలిసి హైదరాబాద్కు వచ్చి కట్ట మైసమ్మ కాలనీలో నివాసం ఉంటూ, డ్రైవర్గా పనిచేసేవాడు. అతని భార్య లత చుట్టుపక్కల ఇండ్లలో పనులు చేసుకునే జీవనం సాగిస్తోంది.కొందరి దగ్గర అప్పులు చేయడం, వాటిని తీర్చలేకపోవడం వల్ల తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న శివాజీ, మనోవేదనతో పురుగుల మందు తాగి ప్రాణాలను తీసుకున్నాడని భార్య లత ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. హయత్ నగర్ పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## రేషన్ బియ్యం 42 క్వింటాల బియ్యం పట్టివేత

- మరికల్ ఎస్సై రాములు



నారాయణపేట,ఫిబ్రవరి 14, ( నగర నిజం): నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని తీలేరు గ్రామంలో శుక్రవారం పేట జిల్లా రెవెన్యూ అధికారులు బాలయ్య, మరికల్ ఎస్సై రాములు ఆధ్వర్యంలో పరిశీలించారు. ఒకసారి తీలేరు గ్రామంలోని మూడిన్లలో ప్రభుత్వ డీలర్ల సంబంధించిన రేషన్ బియ్యం ను గుర్తించడం జరిగింది. గ్రామంలో దాదాపు 52 క్వింటాళ్ల బియ్యాన్ని పట్టుకున్నట్లు మరకల్ ఎస్సై రాములు, జిల్లా అధికారి స్థానిక పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశంలో తెలిపారు.

## చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకులు రంగరాజన్‌ను పరామర్శించిన బీజేపీ నేత ఎంపీ ఈటెల రాజేందర్



మొయినాబాద్ ఫిబ్రవరి 14 (నగర నిజం)చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకులు రంగరాజన్ ను పరామర్శించిన బీజేపీ నేత ఎంపీ ఈటెల రాజేందర్ గొప్ప విశ్వాసాలతో వర్ధిల్లు దేశం భారతదేశం సర్వేజనే సుఖినోభవంతు అని కోరుకునే దేశం మనది 500 సంవత్సరాల చరిత్ర ఉన్న ఈ దేవాలయ సన్నిధిలో దాడులు చేయడం మన సంస్కృతి కాదు ఈ దాడిని సభ్య సమాజం అసహించుకుంటుంది ప్రభుత్వం, పోలీసు వ్యవస్థ ఇటువంటి దాడులు మళ్ళీ జరగకుండా చర్యలు తీసుకోవడంతో పాటు నిదితులంపై కఠిన చర్యలు తీసుకోవాలి సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై స్పందించిన ఈటెల జాతికి వెలుగునిచ్చే, దేశప్రజల ఆత్మగౌరవం పెంచే, స్వార్థం లేకుండా పనిచేసే మోడీ గారి పై ఇలాంటి మాటలు సూర్యుని పై ఉమ్మి వేసినట్లే అది తిరిగి మన పైనే పడుతుంది కోట్ల మంది దేశ ప్రజలే నా కుటుంబం అనుకునే ప్రధానిపై ఎలాంటి చిల్లర వ్యాఖ్యలు సమంజసం కాదు పెద్దలను గోరవించడం ముఖ్యమంత్రి నేర్చుకోవాలి, అధికారం వస్తే సేవకుడి గా ఉన్నాడు కానీ మీలా అధికారం రాగానే అహంకారంతో ప్రజల ఇల్లులు కులగొట్టలేదుమోడీతో గోక్కోవడం అంటే ధర్మంతో పెట్టుకోవడమే, పేద ప్రజలతో బ్రతుకులతో గోకున్నట్లు, నలుగురు కొట్టే చపట్ల కోసం ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే గత ప్రభుత్వాల గతే మీకు పడుతుంది

## చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకులు రంగరాజన్ పరామర్శించిన మందకృష్ణ మాదిగ



మొయినాబాద్ ఫిబ్రవరి 14 ( నగర నిజం)చిలుకూరు బాలాజీ ఆలయంలో రంగరాజన్ కలిసి పరామర్శించిన మందకృష్ణ మాదిగ ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ. రంగరాజన్ పై జరిగిన దాడికి తీవ్రంగా ఖండిస్తున్నాను తెలంగాణ హెూం శాఖ మంత్రి హెూం శాఖ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతిలో ఉంది కాబట్టి ఆయన కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రంగరాజన్ తో ఫోన్లో మాట్లాడినట్టు ఆయనకు ధైర్యం చెప్పినట్టు, భరోసా కల్పించినట్టు, నిందితులను శిక్షిస్తామని చెప్పినట్లు రంగరాజన్ నాకు తెలిపారు దానికి నేను సీఎం కి ధన్యవాదములు తెలుపుతున్నాను. ఈ యొక్క కార్యక్రమంలో మందకృష్ణ మాదిగ తో పాటు వెంకటేష్ నేత మాజీ ఎంపీ బెల్లంపల్లి, చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి భీమ్ భారత్, పృధ్విరాజ్ ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పుల్వామా అమరజవాన్లకు ఘన నివాళి



రంగారెడ్డి జిల్లా, ఆదిభట్ల: పుల్వామా దాడిలో వీరమరణం పొందిన 40 మంది అమర జవాన్లకు ఘన నివాళులర్పిస్తూ ఆదిభట్ల మున్సిపాలిటీ 121, 124 బూత్ అధ్యక్షులు ముద్దం భరత్ గౌడ్, నోముల రాజు ఆధ్వర్యంలో కొంగరకలాన్ గ్రామ చౌరస్తాలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆదిభట్ల మున్సిపాలిటీ బీజేపీ మాజీ అధ్యక్షులు శిగ వీరస్వామి గౌడ్ మాట్లాడుతూ, “2019 ఫిబ్రవరి 14 భారత దేశ చరిత్రలో చీకటి రోజుగా నిలిచింది. దేశం కోసం ప్రాణాలను అర్పించిన అమర జవాన్ల త్యాగాన్ని ఎప్పటికీ మర్చిపోలేం” అని పేర్కొన్నారు.అలానే, రంగారెడ్డి జిల్లా బీజేపీ మీడియా సెల్ కన్వీనర్ ఉడతల అశోక్ గౌడ్ మాట్లాడుతూ “ఉగ్రవాద దాడిలో ప్రాణాలు కోల్పోయిన జవాన్ల సేవలను దేశ ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారు. దేశ రక్షణ కోసం ప్రాణాలర్పించిన వీర సైనికుల త్యాగం ఎనలేనిది” అన్నారు.ఈ కార్యక్రమంలో పి మధుసూదన్, ఆదిభట్ల మున్సిపాలిటీ ఎస్టీ మోర్చా అధ్యక్షులు సభావత్ రమేష్, ఉడుగుల మధుసూదన్ గౌడ్, రామగుల్ల శ్రీనివాస్, రవి ముదిరాజ్, అంజయ్య గౌడ్, కిష్టయ్య గౌడ్, సత్యనారాయణ గౌడ్, కుమార శ్రీనివాస్, రాజు సత్తయ్య, గోపాల్, సర్వయ్య, జంగయ్య, జగదీష్, వీరస్వామి, రాము, మధుసూదన్ గౌడ్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.అమర జవాన్ల స్మృతిని సజీవంగా ఉంచుకుంటూ, దేశభక్తిని ప్రదర్శిస్తూ గ్రామ ప్రజలు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నివాళులర్పించారు.

## రేవంత్ రెడ్డికి పోయేకాలం వచ్చింది.

- మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్



హైద్రాబాద్ ఫిబ్రవరి 14(నగరనిజం న్యూస్)రేవంత్ రెడ్డికి పోయేకాలం వచ్చిందనిమోదీని తిడితే ఏమైతుందో కెసిఆర్ కి తెలిసింది.. త్వరలో రేవంత్ కి తెలుస్తుందని మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు.ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఈటల రాజేందర్ స్పందించారు.భారత దేశంలో ఆసేతు హిమాచలం మోడీ గారిని విశ్వసించని ప్రేమించని వారు లేరు.పేదరికం నుండి వచ్చిన వాడిని.. పేదల బాధలు అన్నీ తెలుసు అందులో చేసాను అని ఆయన అనేక సార్లు చెప్పారు. అంబేద్కర్ రాజ్యాంగం అమలు చేస్తున్నవారు.అప్పుడు కేసీఆర్ కూడా కళ్ళు నెత్తికి ఎక్కి మోడీ గీడీ అని మాట్లాడారన్నారు.ఇప్పుడు రేవంత్ ఢిల్లీకి పోయి మోడీని మా పెద్దన్న అంటాడు. కేంద్ర సాకారం కావాలి అంటారు. ఇక్కడికి వచ్చి ప్రగల్భాలు పలుకుతున్నారని విమర్శించారు.మోడీ బీసీ కాదు అని మాట్లాడుతున్నాడురేవంత్ రెడ్డి కి పోయేకాలమా? మోడీ కులాలకు అతీతం. భారత జాతి ఆత్మగౌరవం ప్రపంచ పటం మీద నిలబెడుతున్న వ్యక్తి. అమెరికన్ ప్రెసిడెంట్ కుర్చీ వేసి కూర్చోబెడుతున్నారు.రేవంత్ కూట్లో రాయి తీయలేనివాడు.ఉట్టి కి ఎగరలేనమ్మ ఆకాశానికి ఎగిరినట్టు ఉంది.మోడీ గారిమీద విమర్శలు సూర్యుని మీద ఉమ్మి వేసినట్టు ఉన్నాయి. మోడీ గారికి స్వార్థం లేదుదేశ ప్రజలే ఆయన కుటుంబంఆయన మీద విమర్శ చేస్తే ప్రజలు గతంలో వారికి చెప్పిన బుద్దే మీకు చెప్తారు. మోడీ గారితో గొక్కోవడం అంటే ధర్మంతో, ప్రజలతో గోకోవడమే.

ఆ నిమిషానికి చప్పట్లు కొట్టొచ్చు కానీ తరువాత పర్యవసానాలు కేసీఆర్ కి అర్థం అయ్యాయి మీకు కూడా అర్థం అవుతాయి. పెద్దలను గౌరవించడం నేర్చుకోమని ఈటెల రాజేందర్ రేవంత్ రెడ్డికి సలహా ఇచ్చారు.

## పుల్వామా దాడిలో అమరులైన 40 మంది వీర జవానులకు త్యాగాలను స్మరించుకుంటూ మరికల్ లో ఘనంగా నివాళులు



**నారాయణపేట,ఫిబ్రవరి 13, ( నగర నిజం): నారాయణపేట జిల్లాలోని మండల బిజెపి,బీజేవైఎం మరికల్ మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం మరికల్ లోని ఇందిరాగాంధీ చౌరస్తాలో కొవ్వొత్తులతో నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఆర్మీ జవాన్లు బిజెపి నాయకులు మరియు కార్యకర్తలు మరికల్ యువకులు తదితరులు పాల్గొన్నారు.**

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# విజయ డైరీ పాలకేంద్రం పై పూర్తిస్థాయి విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఎస్పికి ఫిర్యాదు

**ఎమ్మార్పీఎస్ మెదక్ జిల్లా కార్యనిర్వహక అధ్యక్షులు అస్త్రగల బాలరాజ్ మాదిగ.**





(హావేళ్ళి ఘణపూర్ మండలం// మెదక్ నగర నిజం ప్రతినిధి) ఫిబ్రవరి 14. శుక్రవారం రోజున మెదక్ జిల్లా కేంద్రంలో ఎస్పీ కార్యాలయంలో మెదక్ విజయ్ డైరీ పాలకేంద్రం గత నెలలో జరిగినటువటి 24 లక్షల స్కామ్ డ్యూటీ పై పూర్తిస్థాయిలో సమగ్ర విచారణ చేపట్టాలని బాధితుల తరపున ఎమ్మార్పీఎస్ మరియు మెదక్ జిల్లా దళిత హక్కుల పోరాట సమితి సంఘాల నాయకులు పిర్యాదు చేస్తు డిమాండ్ చేశారు. హవేల్ ఘణపూర్ మండలం తొగుట గ్రామానికి చెందిన బుజ్జమ్మ కొడుకు మైనర్ దుర్గ ప్రసాద్ పై గత నెల 11 తేదీన విజయ డైరీ పాల కేంద్రంలో కుటుంబ సభ్యులపై జరిగిన హత్యా ప్రయత్నం సంఘటనపై కారకులు పై కేసు నమోదు చేయాలని 24 లక్షల డబ్బుల విషయంలో మెదక్ టౌన్ పోలీసులు చిత్రహింసలు పెట్టడం వలన బలవంతంగా ఒప్పించారని అన్నారు. జరిగినటువంటి మా కొడుకు ఆత్మహత్యపై ప్రయత్నం పై నలుగురు కారకులు కారణంగా జరిగింది అన్నారు. అసలైన సూత్రధారులు కారకులను వదిలేసి కేవలం ఎస్సీ కుటుంబానికి చెందిన దుర్గాప్రసాద్ ను హత్య చేసే ప్రయత్నం జరుగుతుందని ఫిర్యాదులో పేర్కొన్నారు. పోలీసులు చిత్రాంశాల కారణంగా అట్టి మైనర్ బాలుడు గత నెల 31న ఆత్మహత్య కు పాల్పడ్డాడు వెంటనే మెదక్ ప్రభుత్వ ఆసుపత్రి లో చేర్పించడం వలన ప్రాణాలు కాపాడుకోవాలని అని ఫిర్యాదు దారులు బుజ్జమ్మ మెదక్ జిల్లా ఎస్పీ కి విన్నవించుకున్నార. కావున బాధితులకు ప్రాణాహాన్ని ఉన్నందున రక్షణ కలిగించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు.వారు మాట్లాడుతూ విజయ్ డైరీ మేనేజర్ రజిత పై పోలీస్ కానిస్టేబుల్ ఔరంగాబాద్ తిరుపతి నర్సింలు పై మరియు విజయ్ డైరీ గత పాలకేంద్ర నిర్వాహక సుధాకర్ పై కేసు నమోదు చేయాలని మైనర్ బాలుని తల్లి బుజ్జమ్మ ఆవేదన చెందారు.ఇట్టి విషయంపై నా కొడుకుకు మేనేజర్ రజని రూమ్ లో జరిగిన దొంగలిచ్చిన డబ్బు గురించి ఇలాంటి సంబంధం లేదని అన్నారు. విజయ డైరీ పాలకేంద్రం పై పూర్తిస్థాయి విచారణ చేపట్టాలని అన్నారు. విచారణ జరిపి తన కొడుకును ఇబ్బందుల గురిచేసిన విజయ డైరీ మేనేజర్ రజిత అందులో పని చేస్తున్న శేఖర్ ఔరంగాబాద్ కు సంబంధించిన పోలీస్ కానిస్టేబుల్ నర్సింలు వీరిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ ఉదయ్ కుమార్ కు విన్నవించడం జరిగింది. వీరితోపాటు కుటుంబ సభ్యులు ఎమ్మార్పీఎస్ నాయకులు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అస్త్రగల బాలరాజ్ మాదిగ,మరియుటీఎస్ మెదక్ జిల్లా అధ్యక్షులు గరుగుల శ్రీనివాస్,సిపిఐ రాష్ట్ర కార్యదర్శి అయ్యవారి లక్ష్మణ్, మొండి పద్మారావు,మెదక్ మండల నాయకులు గట్టయ్య,ప్రశాంత్ బాబా మెదక్ జిల్లా ఎస్పీ కి విన్నవించడం జరిగింది.

# చిలుకూరు బాలాజీ దేవాలయానికి మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్. ఆలయ అర్చకులు సి ఎస్ రంగరాజన్‌ని పరామర్శించారు



మొయినాబాద్ ఫిబ్రవరి 14 (నగర నిజం)మండల పరిధిలోని చిలుకూరు బాలాజీ దేవాలయంలో, శివునికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు ఈ సందర్భంగా ఈటల మీడియాతో మాట్లాడుతూ ప్రపంచ మానవ కల్యాణాన్ని కోరుకునే గొప్ప దేశం భారతదేశం సనాతన ధర్మంతో, గొప్ప విశ్వాసాలతో వర్ధిల్లుతుంది. సర్వేజనే సుఖినోభవంతు అనుకునే దేశం భారతదేశంలో అనేక రకాల వైవిధ్యాలు సంస్కృతి సంప్రదాయాలు విశ్వాసాలు ఉన్నాయి. ఎంతో మంది భక్తుల కోరికలు తీర్చే దేవాలయం చిలుకూరు బాలాజీ దేవాలయం. 500 సంవత్సరాల క్రితం స్వయంభువుగా వెలసిన దేవాలయం అనాదిగా వంశపారపర్యంగా ఇక్కడ పూజారులు స్వామివారికి సేవ చేసుకుంటూ వస్తున్నారు. కానీ మన సంస్కృతి సాంప్రదాయాలకు విరుద్ధంగా మనవాళ్లను హింసించే తీరు సభ్య సమాజమే అసహ్యించుకుంటుంది. తెలంగాణ పోలీస్ ఈ ఘటన ఎందుకు జరిగింది, ఎవరి ప్రోద్భలంతో జరిగింది, దీన్ని పర్యవసనాలు ఏంటి నిగ్గు తేల్చుతుందని నమ్ముతున్నాను. ఇలాంటివి మళ్లీ పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని భావిస్తున్నాను. ప్రజల విశ్వాసాలను నమ్మకాన్ని ప్రజల ఆలయాలను కాపాడాల్సిన కర్తవ్యం ప్రభుత్వం మీద ఉంది. రంగరాజన్ మీద జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాను. ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

# తెలంగాణ జన సమితి పార్టీ ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ్ గోపగాని శంకర రావు



ఖమ్మం:ఫిబ్రవరి 14,(నగర నిజం బ్యూరో ):ఈ నెల 21 న ఖమ్మం జిల్లా తెలంగాణ జనసమితి పార్టీ జనరల్ బాడి సమావేశము ఉదయం 10 గంటలకులకు ఖమ్మంలోని యన్ యస్ పి గెస్ట్ హౌస్ వెనుక భాగం మహబూబ్ భవన సముదాయములో జరుగునని పార్టీ సీఎం లాజరే విజయవంతం చేయాలని తెలంగాణ జన సమితి పార్టీ ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ్ గోపగాని శంకర రావు తెలిపారు. నిన్న మీడియాతో ఆయన మాట్లాడుతూ ఆదే రోజు జిల్లాలోని పార్టీ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి లతో కమిటి వేసి అదే రోజు జిల్లా పార్టీకి నూతన బాడిని (2025-2027) ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని తెలిపారు.జిల్లాలోని తెలంగాణ జనసమితి క్రియాశీలక కార్యకర్తలు సకాలములో హాజరై నూతనంగా ఏర్పడే మండల జిల్లా కమిటీల నిర్మాణములో పాలు పంచుకోవల్సిందిగా కోరడమైనది.పార్టీ శ్రేణులు ఉద్యమ కారులు ఈ జనరల్ బాడి సమావేశానికి హాజరై సమావేశములో చేసే తీర్మానములలో పాలుపంచు పోవాలని పిలుపునిచ్చారు.

# మంది పల్లి పాత తండాలో దాడిలో అమరులైన ఘన నివాళులు



నారాయణపేట,ఫిబ్రవరి 14( నగర నిజం):నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండలంలో మందిపల్లి పాత తండాలో పుల్వామా దాడిలో అమరులైన జవానులకు నివారాలలో అరిపించిన బజరంగ్దళ్ విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలుఈ కార్యక్రమంలో శీను నాయక్ మాట్లాడుతూ పుల్వామా ఉగ్రదాడి 2019 ఫిబ్రవరి 14న జమ్మూ కశ్మీర్‌లోని పుల్వామా జిల్లాలో భయంకరమైన ఉగ్రదాడి చోటుచేసుకుంది. ఈ ఘటనలో 40 మంది సీఆర్పీఎఫ్ జవాన్లు ప్రాణాలు కోల్పోయారు. అంటూ చెప్పడం జరిగింది మరియు అలాగే ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ కార్యకర్తలు ప్రవీణ్ నాయక్, వేణుగోపాల్ నాయక్ రాములు నాయక్ మరియు అలాగే ఇతరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# 15 న పేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి రాక



**• ధన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ కావలి నరహరి**

నారాయణపేట, ఫిబ్రవరి 14,( నగర నిజం ):15న పేట ఎమ్మెల్యే డా చిట్టెం పర్ణిక రెడ్డి పాల్గొనే కార్యక్రమాల వివరాలు. ఉదయం 10:30 గంటలకు ధన్వాడ మండలం బుడ్డమర్రి తాండలో సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో పాల్గొంటారు.ఉదయం 11:30 గంటలకు కోయిలకొండ మండల కేంద్రంలో సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో పాల్గొంటారు.మధ్యాహ్నం 01:30 గంటలకు నారాయణపేట జిల్లా కేంద్రంలో సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో పాల్గొంటారు.మధ్యాహ్నం 02:30 గంటలకు దామరగిద్ద మండలం వత్తుగుండ్ల తాండలో సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో పాల్గొంటారు.మధ్యాహ్నం 03:00గంటలకు నారాయణపేట మండలం సీక్రమోని తాండలో సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో పాల్గొంటారు.కావున ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు మరియు పాత్రికేయ. మిత్రులు పాల్గొని ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

# వటవర్లపల్లి గ్రామ పునరావాసాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలి

**• నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**



నాగర్ కర్నూల్ జిల్లా ఫిబ్రవరి 14 (నగర నిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ కోర్ ఏరియా నుండి వటవర్లపల్లి గ్రామం తరలింపుపై జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధ్యక్షతన జిల్లాస్థాయి కమిటీ సమీక్ష సమావేశాన్ని వివిధ శాఖల అధికారులతో నిర్వహించారు. నల్లమల్ల ప్రాంతంలోని అమ్రాబాద్ టైగర్ రిజర్వుప్రాంతాల్లోని వటువర్లపల్లి గ్రామ తరలింపు ప్రక్రియకు ఎలాంటి ఒత్తిడి లేకుండా గ్రామసభలో తీర్మానించి సుముఖతం వ్యక్తం చేసిన 671 కుటుంబాల పునరావాసాన్ని నిర్ణీత షెడ్యూల్ ప్రకారం పూర్తిచేయాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవ సహాయం , జిల్లా అటవీ శాఖ అధికారి రోహిత్ లోతో కలిసి అమ్రాబాద్ కోర్ ఏరియాలో నివసించే వటవర్లపల్లి గ్రామవాసుల కోసం కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...... అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ప్రాంతం నుంచి స్వచ్ఛందంగా తరలి వెళ్లేందుకు ముందుకొచ్చి ప్రతిపాదించిన వట్టువర్లపల్లి గ్రామ పునరావాసం గ్రామసభ, జిల్లాస్థాయి కమిటీ సమావేశాల్లో ప్రజల స్వచ్ఛందంగా తమ సమ్మతిని తెలియజేశారని వివరించారు. సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. వటవర్లపల్లి గ్రామంలో 671 కుటుంబాలను గుర్తించగా అందులో 311 కుటుంబాలు రూ.15 లక్షల పరిహారం తీసుకోనున్నట్లు వారు గ్రామసభలో వెల్లడించారని, మిగిలిన 360 కుటుంబాలకు బాకారం సమీపంలో ఒక్కో కుటుంబానికి 220గజాల ఇంటినిర్మాణానికి స్థలకేటాయింపుతో పాటు వ్యవసాయ జీవనోపాధికి ప్రతి కుటుంబానికిబిరెండు ఎకరాల వ్యవసాయ భూమిని ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇంటిస్థలం కోసం కేటాయించిన ప్రాంత అభివృద్ధికి సంబంధిత శాఖల అధికారులు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పునరావాసం కోసం కేటాయించిన ప్రాంతంలో సీసీ రోడ్డు నిర్మాణం, తాగునీరు, విద్యుత్ సౌకర్యం, అంగన్వాడీ కేంద్రం, ప్రాథమిక పాఠశాల, గ్రామ పంచాయతీ భవనం నిర్మాణాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. అడవిలో ప్రజల సంచారాన్ని తగ్గించేందుకు టైగర్ రిజర్వ్ ప్రాంతానికి ముప్పుగా మారకుండా పునరావాసం చేపట్టినట్లు, రక్షిత అటవీ ప్రాంతాలు, పులుల ఆవాసాలను మరింత అభివృద్ధి చేయాలన్నారు. అడవుల్లో జనసంచారం, పెంపుడు జంతువుల ద్వారా తలెత్తే సమస్యలను తగ్గించటమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. వటవర్లపల్లి గ్రామంలోని రెవిన్యూ భూమిని, ఆస్తుల వివరాలను లెక్కించాలని అధికారులను ఆదేశించారు. వటవర్లపల్లి గ్రామంలోని పునరావాసం కొరకు నుండి 773 ధరఖాస్తులు వచ్చాయని వివిధ కారణాలతో 102 కుటుంబాలను అనర్హులుగా గుర్తించినట్లు, 671 కుటుంబాలను అర్హులుగా గుర్తించినట్లు, 311 కుటుంబాలు రూ 15 లక్షల పరిహారం తీసుకోవాలని నిర్ణయించగా మిగిలిన 360 కుటుంబాలకు బాచారం సమీపంలో అటవీ భూమిని పునరావాసం కొరకు సిద్ధం చేసినట్లు, ప్రతి కుటుంబానికి 220 గజాల ఇంటి స్థలంతో పాటు 2 ఎకరాల వ్యవసాయ భూమిని కేటాయించనున్నట్లు వివరించారు.అంతకన్నా ముందు వటువర్లపల్లి వాసులతో కలెక్టర్ మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పునరావాస కేంద్రంలో ఏర్పాటు పనులపై గ్రామ ప్రజలు సంతృప్తి వ్యక్తం చేసి పునరావాసనికి తరలి వెళ్లేందుకు అంగీకరించారు. అనంతరం సంబంధిత శాఖ అధికారులకు వారి సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ ధ్రువపత్రాలు సృష్టించిన రియల్ ఎస్టేట్ వ్యాపారి సుర్వి అంజయ్యకు రిమాండ్ విధించిన కోర్టు



చౌటుప్పల్ ఫిబ్రవరి 14 (నగర నిజం) : నకిలీ ధ్రువపత్రాలు సృష్టించి వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూమిగా మార్చేసిన నిందితుడిని చౌటుప్పల్ లోని అతని నివాసంలో పట్టుకొని అతని వద్ద నుండి నకిలీ నాలా కన్వర్షన్ జిరాక్స్ డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకుని అనంతరం నిందితుడిని 14-02-2025 రోజున చౌటుప్పల్ న్యాయ స్థానం ముందు హాజరు పరచడం జరిగింది. ఫిర్యాదు దారు శేఖర్ రెడ్డి రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ చౌటుప్పల్ పిర్యాదు మేరకు సుర్వి అంజయ్య గౌడ్ అను రియల్ ఎస్టేట్ వ్యాపారి పై కేసు నమోదు చేయడం జరిగింది. నిందితుడు చౌటుప్పల్ చుట్టుపక్కల ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ ఉంటాడు. నిందితుడు హైదరాబాద్ కు చెందిన బోరం బిక్షపతి రెడ్డి, బోరం వెంకట రామిరెడ్డి లకు చెందిన 15 ఎకరాల భూమి లో నుండి సర్వేనెంబర్ 288/a3/2,289/a1/2 భూమి చౌటుప్పల్ మండలం తంగడపల్లి గ్రామం ఉన్న భూమి లో నుండి 5 ఎకరాల 14 గుంటలు భూమిని కొనిగాలు చేశాడు. అందులో ముందుగా 01-14 గుంటలు 25-03-2019 రోజున సబ్ రిజిస్టర్ చౌటుప్పల్ డాక్యుమెంట్ నెంబర్ 4555/2019 ప్రకారం జి పి ఏ ను తనకు బోరం బిక్షపతి రెడ్డి వెంకట రామిరెడ్డి లు చేయడం జరిగింది. మిగిలిన 4 ఎకరాల భూమిని కూడా సేల్ డీడీ చేశారు. దాని తర్వాత గ్రామ పంచాయతీ పర్మిషన్ తో నిందితుడికి ఉన్న 5.14 గంటల భూమిని మొత్తం 288 ప్లాట్ లను 150,80 గజాలతో అనధికారంగా వెంచర్ చేసి చౌటుప్పల్ ఏరియా హెచ్ఎండిఏ పరిధిలో ఉన్నది. అనధికార వెంచర్లో కొన్ని ప్లాట్లు 2019 నుంచి అమ్ముతున్నాడు. ఇంతకు ముందు రిజిస్ట్రేషన్ చేసిన ప్లాట్లకు నాలా కన్వర్షన్ లేకుండానే చౌటుప్పల్ సబ్ రిజిస్టర్ రిజిస్ట్రేషన్ చేశారు. 2024 జూలై నెలలో కోర్టు జడ్జిమెంట్ ఆదేశాల మేరకు సబ్ రిజిస్టర్ ఆఫీస్ చౌటుప్పల్ ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేయాలంటే నాలా కన్వర్షన్ తప్పకుండా ఉండాలని చెప్పడంతో, నాలా కన్వర్షన్ అప్లై చేయాలంటే బోరం బిక్షం రెడ్డి, బోరం వెంకట్రాంరెడ్డి ల ద్వారా అప్లై చేయాలి. కానీ వారికి నిందితుడు డబ్బులు ఇవ్వవలసి ఉండడంతో. వాళ్లు తనకు సహకరించరు కాబట్టి తాను హైదరాబాదులో ఉన్న అయిత గోని రాఘవేందర్ గౌడ్ చౌటుప్పల్ మండలం దామర గ్రామస్తుడిని సంప్రదించి అతని సహకారంతో గతంలో చౌటుప్పల్ ఆర్డిఓ గా పనిచేసిన మహేందర్ రెడ్డి యొక్క సంతకాలను ఫోర్జరీ చేసి ఆర్టీవో ఆఫీస్ స్టాంపులను తయారుచేసి,బోరేం బిక్షం రెడ్డి పేరు మీదుగా ప్రోసి డింగ్నటర్ /95/2019-23-11-2019 ను 14-19-2024 నాడు తయారు చేసి చౌటుప్పల్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ పక్కన ఉన్న డాక్యుమెంటరీ ఆఫీస్ కి వెళ్లి అక్కడ డాక్యుమెంట్ రైటర్ గా పని చేస్తున్న సర్ధ శేఖర్ డాక్యుమెంట్ను తయారు చేసిన తర్వాత డాక్యుమెంట్ కాపీని, ఫోర్జరీ నాలా కన్వెన్షన్ కాపీతో చౌటుప్పల్ సబ్ రిజిస్టర్ ఆఫీస్ లో సంప్రదించగా పి నాగేష్ ప్రియాంక ల పేర్ల మీద రిజిస్ట్రేషన్ చేయించాడు.సుర్వి అంజయ్య నాలా కన్వెన్షన్ డాక్యుమెంట్లు సృష్టించి, అవి సబ్ రిజిస్టర్ ఆఫీస్ లో సమర్పించి, అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించినట్టు, అనేక ప్లాట్ లను అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసినట్టు వెల్లడయింది. ఒక ఫిర్యాదు ఆధారంగా చౌటుప్పల్ ఆర్టీవో విచారణ జరిపి ప్రొసీడింగ్ నెంబర్ /95/2019 23-11-2019 నకిలీగా ఉన్నట్టు గుర్తించారు. దానిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని చౌటుప్పల్ పోలీసులకు అధికారికంగా ఫిర్యాదు చేయగా చౌటుప్పల్ సిఐ దర్యాప్తు నిర్వహించి నిందితుడు నకిలీ పత్రాలు సృష్టించినట్లు నిర్ధారణకు వచ్చారు. రియల్ ఎస్టేట్ వ్యాపారి సుర్వి అంజయ్య గౌడ్ ను కేసులో నిందితుడిగా నిర్ధారించి13-02-225 రోజున అరెస్టు చేసి న్యాయస్థానం ముందు హాజరు పరచగా న్యాయ విచారణ నిమిత్తం రిమాండ్ కు తరలించారు.

# 15న మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి రాక



**• నర్వ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్**

నారాయణపేట,ఫిబ్రవరి 14,( నగర నిజం ):నారాయణపేట జిల్లాలోని 15 న ఉదయం 11:00గంటలకు మక్తల్ నియోజకవర్గం మరికల్ మండలం లోని బుడ్డెగాని తాండ లో శ్రీ శ్రీ శ్రీ సద్గురు సంతు సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి మహొత్సవానికి విచ్చేయుచున్న మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు గౌరవనీయులైన డాక్టర్ వాకిటి శ్రీహరి మరికల్ మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మండల నాయకులు,మాజి ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, మహిళా కాంగ్రెస్,కిసాన్ సెల్,బీసీ సెల్, ఎస్సీ సెల్,మైనారిటీ యువజన కాంగ్రెస్, ఎన్ఎస్ యు ఐ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనవలసిందిగా కోరుతున్నాం.

# నగర నిజం ఎఫెక్ట్ . .


నగరనిజం

రామయపల్లి గ్రామంలో మంచినీటి కొరత

• తాగేందుకు మంచినీరు రాకపోవడంతో లబోదిబో గ్రామస్తులు.
• త్రాగునీరు 4 రోజుల నుండి పట్టించుకోని ఆర్డబ్ల్యూఎస్ అధికారులు.
• గ్రామానికి మంచినీరు వచ్చే విధంగా చూడాలని బీసీ సంఘం రాష్ట్ర జనరల్ సెక్రెటరీ సీనియర్ జర్నలిస్ట్ శివ గౌడ్

మెదక్ బ్యూరో/ నగర నిజం : మనోహరాబాద్ : వివరాల్లోకి వెళ్తే మెదక్ జిల్లా మనోహరాబాద్ మండల పరిధిలోని రామయపల్లి గ్రామంలో గత వారం రోజుల నుండి తాగేందుకు మిషన్ భగీరథ నీరు పైప్లైన్ పగిలిపోవడంతో గత వారం రోజుల నుండి నీరు రాకపోవడం జరుగుతుందని మంచినీరు తాగేందుకు లేకపోవడంతో వేరే బోర్ నుంచి ... ట్యాంకులు నింపడం జరుగుతుందని గ్రామస్తులు మీడియాతో వాపోయారు. ఇప్పటికైనా ఆర్డబ్ల్యూఎస్ అధికారులు పట్టించుకోని గ్రామానికి మంచినీరు వచ్చే విధంగా చూడాలని బీసీ సంఘం రాష్ట్ర జనరల్ సెక్రెటరీ సీనియర్ జర్నలిస్ట్ శివ గౌడ్ మీడియాతో వాపోయారు.

10 Feb 2025 - Page 5
www.nagaranijam.com



**• రామయపల్లి గ్రామంలో మంచినీటి కొరత.**

**• తాగేందుకు మంచినీరు రాకపోవడంతో లబోదిబో గ్రామస్తులు. అన్న శీర్షికన స్పందన**

మెదక్ బ్యూరో /నగర నిజం: మనోహరాబాద్ : రామయపల్లి గ్రామంలో మంచినీటి కొరత. అన్న శీర్షికన స్పందించిన ఆర్డబ్ల్యూఎస్ అధికారులు రామయ్య పల్లి గ్రామంలో కొన్ని రోజుల క్రితం పర్యటించి సమస్య పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకున్నారు. రామయ్య పల్లి గ్రామంలోని బోరు నుండి నీటి ట్యాంకుకి అందజేస్తామని మెదక్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రూరల్ వాటర్ స్కీమ్ అధికారి సంపత్ కుమార్ మీడియాతో తెలిపారు. వారితోపాటు తూప్రాన్ ఆర్డబ్ల్యూఎస్ ఏఈ దివ్య, రామయపల్లి సెక్రెటరీ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# విద్యార్థులందరూ మంచి మార్కులతో పాస్ కావాలి



**• జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

మెదక్ బ్యూరో/నగర నిజం తేదీ 14-2-2025విద్యార్థులందరూ మంచి మార్కులతో పాస్ కావాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ విద్యార్థుల సూచించారు. శుక్రవారం హవేలీ ఘనపూర్ మండలంలోని బురుగుపల్లి గ్రామంలో ఉన్న జడ్పీ హైస్కూల్ ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలోని తరగతి గదులను వంటగదిని పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడారు ప్రశ్నలు అడిగి సమాధానాలు తెలుసుకున్నారు. విద్యార్థులకు గణితం, సైన్సు, ఇంగ్లీషు పాఠాలు బోధించి అందులో వారి సందేహాలను నివృత్తి చేశారు. తరగతి గదిలో విద్యార్థులను ఎక్కాలు ,ఇంగ్లీష్ పాఠ్యాంశాలను చదివించారు.

**• పదో తరగతి విద్యార్థులు రివిజన్ చేశారా...? అని అడిగారు.**

పరీక్షలకు వెళ్లేముందు మూడు నాలుగు సార్లు రివిజన్ చేయాలని పదవ తరగతి విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ చదువులో వెనక బడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. విద్యార్థులు చతుర్విధ ప్రక్రియలోనిష్ణార్థులు కావాలన్నారు.విద్యార్థులందరూ ఉత్తమ మార్కులతో పాసై పాఠశాలకు తల్లిదండ్రులకు ,ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలని విద్యార్థులకు సూచించారు. సబ్జెక్టులలో ఎలాంటి సందేహాలు ఉన్న ఉపాధ్యాయులతో నివృత్తి చేసుకోవాలన్నారు. టీవీ ,ఫోన్, సోషల్ మీడియా లాంటి వాటికి పరీక్షల సమయంలో దూరంగా ఉండాలని విద్యార్థులకు తెలియజేశారు. పదవ తరగతి తర్వాత ఇంటర్మీడియట్లో విద్యార్థులందరూ జాయిన్ కావాలని విద్యార్థులను కోరారు.తల్లిదండ్రులు పిల్లల పరీక్షల కాలంలో వారికి సహకరించాలన్నారు. బూరుగుపల్లి పాఠశాలలో విద్యార్థులు ఉత్తమంగా చదువుతున్నారని అభినందించారు. కార్యక్రమంలో అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

# చేగూర్ సాయిబాబా దేవాలయ 16వ వార్షికోత్సవ వేడుకలుసాయి పల్లకిని మోసిన మాజీ ఎంపీపీ యం శివశంకర్ గౌడ్



షాద్నగర్ ప్రతినిధి ఫిబ్రవరి 14 నగర నిజం నందిగామ మండలం చేగూర్ సాయిబాబా దేవాలయ16వ వార్షికోత్సవము సందర్భంగా సాయిబాబా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఉమ్మడి మండలాల మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ మరియు గ్రామ ప్రజలు యువకులు తదితరులు. ఈ సందర్భంగా సాయి పల్లకి సేవలో మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ పాల్గొన్నారు. ఆధ్యాత్మిక ప్రవచనాలు విన్నారు. గ్రామంలో ఆధ్యాత్మిక శోభ వెల్లి విరుస్తుందనిఎంపీపీ శివశంకర్ గౌడ్ పేర్కొన్నారు. ప్రతినిత్యం భక్తులు ఎంతో భక్తిగా బాబాను పూజిస్తున్నారని అన్నారు. 16వ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నందుకు ఆనందంగా ఉందని శివశంకర్ గౌడ్ పేర్కొన్నారు. వార్షికోత్సవ కార్యక్రమాలను స్వయంగా వీక్షిస్తున్న భక్తులు అందరికీ ఆయన వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఎం శ్రీనివాస్ గౌడ్, మంకాల శ్రీశైలం, ఆవుల శివ శంకర్, ఎస్ నరసింహ గౌడ్, కావలి నరసింహ, కావాలి భీమయ్య, కొత్తూరు రాజశేఖర్, గూనుగుర్తి రాజశేఖర్, వెంకట్ చారి, నరేష్, గడ్డం యాదగిరి, కావలి శంకర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఎస్సీ వర్గీకరణను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్

**• మాల మహానాడు ఆధ్వర్యంలో తాండూర్ అంబేద్కర్ చౌక్ వద్ద నిరసన ప్రదర్శన**

**• తాండూర్ నియోజకవర్గం మాల మహానాడు అధ్యక్షులు బి కృష్ణ కుమార్**



నగరనిజం తాండూర్ ప్రతినిధి ఫిబ్రవరి 14 :ఎస్సీ జాబితాలోని 59 కులాలకు రిజర్వేషన్ అవకాశాలు లేకుండా కాంగ్రెస్ సర్కార్ చేస్తుంది.తెలంగాణ రాష్ట్రంలో మెజారిటీ దళిత కులాలకు తీవ్ర అన్యాయం చేశారని ఆరోపించారు. మాలలను తక్కువ జనాభాగా చూపించి 5% శాతం కేటాయించి తీవ్రంగా ద్రోహం చేసారన్నారు. ఈ విధంగా జరిగిన అన్యాయం పైన, కోల్పోయిన రిజర్వేషన్ హక్కులను సాధించుకోవడానికి పెద్ద ఎత్తున పోరాటంతో,తిరుగుబాటు చేసి సాధించికోకపోతే జాతికి బానిసత్వం తప్పదన్నారు.తాండూరు పట్టణంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఆందోళన ప్రదర్శన.. వర్గీకరణకు వ్యతిరేకంగా పోరాటం చేస్తామన్నారు.వన్ వన్ కమిషన్ షేమీమ్ అక్తర్ కు వ్యతిరేకంగా కాగితాలను కాల్చి వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాండూర్ నియోజకవర్గ ఉపాధ్యక్షులుబి శేఖర్, లాలప్ప, రాములు, మాజీ మండల అధ్యక్షులు సలహాదారులు మల్లప్ప, తాండూర్ మండల అధ్యక్షులు జగదీశ్వర్, ఉపాధ్యక్షులు విజయ్ కుమార్, సలహాదారులు శానప్ప, కాశప్ప,పెద్దేముల్ మండలం అధ్యక్షులు అంజయ్య, ఉపాధ్యక్షులు మల్లేశం, రమేష్, మాజీ మండల అధ్యక్షులు రామకాంత్,యాలాల్ మండలం అధ్యక్షులు నరేష్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, సలహాదారులు వెంకటయ్య, మాల మహానాడు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ కుమారుడు ఘనంగా పబ్బే మధు జన్మదిన వేడుకలు

**• శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్.**






షాద్నగర్ ప్రతినిధి ఫిబ్రవరి 14 నగర నిజం నందిగామ మండల పరిధిలోని చేగూర్ గ్రామానికి చెందిన యువకుడు గ్రామ మాజీ సర్పంచ్ భీమయ్య కుమారుడు పబ్బే మధు జన్మదిన సందర్భంగా ఉమ్మడి మండలాల మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్ శాలువాతో సంబంధించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో తాజా మాజీ వార్డు సభ్యులు యం యాదగిరి గౌడ్,ఎం భాస్కర్ గౌడ్, పబ్బే రవితేజ, మరియు ఎం రాజు గౌడ్, ఎం శ్రీనివాస్ గౌడ్, అన్నారం నరసింహ గౌడ్, ఎం జగన్ గౌడ్, ఎస్ శ్రీనివాస్ గౌడ్, కె రాజు, అన్నారం మహేష్ గౌడ్, మీ సేవ గిరేందర్, ఏం శివ ప్రసాద్ గౌడ్, ఎం కిరణ్ గౌడ్, వెంకట్ చారి, వైన్స్ కుమార్, విజయ్ భాస్కర్, నరేష్, మరికల్ అంజి గౌడ్, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# చేగూర్ సాయి బాబ పల్లకి మోసిన మాజీ సింగిల్ విండో చైర్మన్ మామిళ్ల విట్టల్,



**షాద్నగర్ ప్రతినిధి ఫిబ్రవరి 14 నగర నిజం నందిగామ మండలం చేగూరులో శుక్రవారం సాయినాథ దేవాలయ 16 వ వార్షికోత్సవ వేడుకలు ఆలయ పూజారులు కర్ణాకర్ మల్లికార్జున్ ఆధ్వర్యంలో సాయినాధుని పల్లకి సేవలో కార్యక్రమంలో పాల్గొన్న మాజీ సింగిల్ విండో చైర్మన్ మామిళ్ల విట్టల్ ముదిరాజ్, ఈ కార్యక్రమంలో ఎం లింగమయ్య గౌడ్, ఎం లక్ష్మీ గౌడ్, ఎం రాజు గౌడ్, బంటారం చంద్రమౌళి గౌడ్, మంకాల శ్రీశైలం, గునుగుర్తి రాజశేఖర్, మహేందర్, కావలి శంకర్, సాయిబాబ భక్తులు తదితరులు పాల్గొన్నారు.**

# జాతీయ రహదారి 44 రోడ్డు ఇరువైపులా మొక్కలు నాటారు

**• కానీ సంరక్షణ బాధ్యతలు వదిలేశారు**

**• జాతీయ ఉపాధి హామీ పథకంలో మొక్కలు నాటారు. బుగ్గిపాలు చేశారు.**

**• నేషనల్ హైవే 44 బోయిన్పల్లి నుండి బైంసా వరకు రోడ్డు గుంతలు, బ్రిడ్జిలు, మరణాలను అరికట్టాలన్న ప్రజా సంఘాలు.**





మెదక్ బ్యూరో/ నగర నిజం: మనోహరాబాద్: వివరాల్లోకి వెళితే మెదక్ జిల్లా మాసాయిపేట మండల పరిధిలోని మాసాయిపేట రైల్వే స్టేషన్ పరిసరాల లో మొక్కలను తగలబెట్టిన చిత్రం చూస్తేనే తెలుస్తుంది. సంబంధిత శాఖ అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదని ప్రజలు , ప్రజా సంఘాలు మీడియాతో వాపోయారు. జాతీయ రహదారి అధికారులు పీడీ స్పందించి జాతీయ రహదారి బోయిన్పల్లి నుండి రాష్ట్ర సరిహద్దు అయినటువంటి బైంసా వరకు రోడ్డుకు ఇరువైపులా మొక్కలు సంరక్షించాలని, గుంతలు లేకుండా నాణ్యంగా ఉండాలని, బ్రిడ్జిల వద్ద అసంపూర్తిగా నిర్మాణాలు ఉన్నాయని వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఈ రోడ్డు పరిధిలో ఇప్పటివరకు చాలా మరణాలు సంభవించాయని, వాటిని అరికట్టి ప్రాణాలు కాపాడాలని ప్రజాసంఘాలు మీడియాతో వాపోయాయి. ఇప్పటికైనా జాతీయ రహదారి అధికారులు, అటవీ శాఖ, పంచాయతీ, సంబంధిత శాఖ అధికారులు ఎప్పటికప్పుడు సంరక్షణ బాధ్యతలు , రోడ్డు ఇరుపక్కల చెత్త లేకుండా చూసుకోవడం, చెట్లను గార్డెనింగ్ చేయడం, తదితర సౌకర్యాలు వాహనాదారుల కల్పించాలని ప్రజలు ప్రజా సంఘాలు మీడియాతో వాపోయాయి. ఇప్పటికైనా సంబంధిత ఫారెస్ట్, జాతీయ రహదారి అధికారులు స్పందించి మొక్కలను సంరక్షించాలని మీడియాతో వాపోయారు.

# సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**• ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదలకు బాసట**

**• కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంకాల శేకర్ రెడ్డి**



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 14 ( నగరనిజం ) : సంక్షేమ పథకాలను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంకాల శేకర్ రెడ్డి అన్నారు. సంక్షేమ పథకాలు పేదలకు బాసటగా నిలుస్తున్నాయన్నారు. ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని ఎలిమినేడు గ్రామానికి చెందిన పిట్టల శేకర్ కు రూ.60 వేలు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో ప్రభుత్వం నుండి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కును శుక్రవారం ఆయన బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి శేకర్ రెడ్డి మాట్లాడుతూ... ఆపత్కాలంలో ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు కొండంత అండగా నిలుస్తుందన్నారు. ముఖ్యమంత్రి సహాయని ద్వారా ఎంతో మంది నిరుపేదలు లబ్ధి పొందుతున్నారని తెలిపారు. ఆరోగ్యశ్రీ పథకంలో కవరేజ్ లేని వైద్యానికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక చేయూత అందిస్తున్నట్లు పేర్కొన్నారు. అభాగ్యుల పాలిట ఆపన్న హస్తం సీఎంఆర్ఎఫ్ అన్నారు. కాబట్టి ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు ప్రభుత్వం అందజేస్తుందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలందరికీ న్యాయం జరుగుతుందన్నారు. కాబట్టి ప్రజలంతా ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. అనంతరం బాధితుడు ఎమ్మెల్యేకు, మంకాల శేకర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు పిట్టల యాదగిరి, స్వామి, సురేష్, జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం



**• అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు**

**• స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలి**

**• ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్**

ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 14 ( నగరనిజం) : కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేశ్ అన్నారు. అర్హులకు సంక్షేమ పథకాలు తప్పనిసరిగా అందుతాయని చెప్పారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని చెప్పారు. పేదల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు. పేదల అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయమన్నారు. ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. అర్హులైన పేదలకు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, తదితర సంక్షేమ పథకాలు అందుతాయని చెప్పారు. ఎవరూ కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. బీఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని సూచించారు. ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో అర్హులకు సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానని తెలిపారు. నిరుపేదలకు అన్యాయం జరగకుండా చూస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి మరింత పూర్వ వైభవం తీసుకొస్తానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలన్నారు. ఇందిరమ్మ రాజ్యంలోనే పేదలకు మేలు చేకూరుతుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలంతా అండగా నిలవాలన్నారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండాను ఎగురవేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఆ దిశగా అడుగులు వేయాలని కార్యకర్తలను ఆయన కోరారు.

# రైతులకు మెరుగైన సేవలందిస్తాం

**• రైతుల శ్రేయస్సే ప్రభుత్వ ధ్యేయం**


**• రైతులకు చేరువగా సహకార సంఘాలు**

**• త్వరలో కోహెడలో ఫ్రూట్ మార్కెట్ ప్రారంభం**

**• 9 నెలల్లో నిర్మాణం పూర్తిచేసి..అందుబాటులోకి తెస్తాం**

**• ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**

**• రూ.10 కోట్ల వ్యయంతో డీసీసీబీ బ్యాంకు నిర్మాణానికి శంకుస్థాపన**




ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 14 ( నగరనిజం ) : రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. రైతులకు మరింత చేరువ అయ్యేందుకు, సేవలు అందించేందుకు డీసీసీబీ బ్యాంకులను నిర్మిస్తున్నట్లు తెలిపారు. శుక్రవారం ఆదిభట్లలో రూ.10 కోట్ల వ్యయంతో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ బ్యాంక్ ప్రధాన కార్యాలయ నూతన ప్రధాన భవన నిర్మాణ పనులకు తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్యతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి మాట్లాడుతూ... రైతులకు మరింత చేరువగా సేవలు అందించేందుకు ఎకరా స్థలం కేటాహించి, డీసీసీబీ బ్యాంక్ నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. రైతుల శ్రేయస్సే ధ్యేయంగా ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. సహకార సంఘాలు అంటేనే రైతులకు సాకారం చేయడం అని అన్నారు. రైతుల అభ్యున్నతికి సహకార సంఘాలు నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాకు డీసీసీబీ బ్యాంకు రావడం హర్షనీయమన్నారు. సీఎం రేవంత్ రెడ్డి రైతుబిడ్డ కాబట్టి రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. సకాలంలో రుణాలు అందించి, సహకార సంఘాల అభివృద్ధికి సహకరించాలన్నారు. రైతుల ఆర్థికాభివృద్దే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి ముందుకెళ్తున్నట్లు వివరించారు. రైతులను ఆర్థికంగా సామాజికంగా అన్ని రంగాల్లో తీర్చిదిద్దేందుకు సహకార సంఘాలు కృషి చేస్తున్నాయని తెలిపారు. రైతు బాగుంటేనే దేశం బాగుంటుందన్నారు. 9 నెలల్లో నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్నారు. ఆదర్శ డీసీసీబీ బ్యాంకుగా నిలిపేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, బ్యాంక్ సీఈవో భాస్కర సుబ్రహ్మణ్యం, జీఎం ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ నేత శేకర్ గౌడ్, ఆదిభట్ల మున్సిపల్ మాజీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ మహిపాల్, పీఏసీఎస్ చైర్మన్లు, డైరెక్టర్లు, సీఈఓలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

నగరనిజం

15 శనివారం,ఫిబ్రవరి,2025

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- రైతుల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం కృషి
- రైతు లేనిదే రాజ్యం లేదు
- త్వరలో ఫ్రూట్ మార్కెట్ నిర్మాణానికి శంకుస్థాపన
- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి
- కొహెడలో గోదాములు, కోల్డ్ స్టోరేజ్ ప్రారంభం






ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 14 ( నగరనిజం ) : రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. త్వరలో రూ.200 ఎకరాలలో రూ.4 వేల కోట్ల రూపాయలతో ఫ్రూట్ మార్కెట్ నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. శుక్రవారం తుర్కయంజాల్ రైతు సేవా సహకార సంఘం పరిధిలోని కొహెడలో నిర్మించిన 5000 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాములు, 1500 కెపాసిటీ గల కోల్డ్ స్టోరేజీని ఆయన ముఖ్య అతిథిగా హాజరై డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్యతో కలిసి ప్రారంభించారు. అనంతరం సంఘం చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... గత ప్రభుత్వం రూ.7 లక్షల రూపాయల అప్పులు చేసిందన్నారు. గత ప్రభుత్వం రైతులను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. రైతులు పండించిన పంటలకు తగిన రేటు వచ్చేవరకు పంటలను నిల్వ చేసుకునేందుకు ఇలాంటి గోదాములు ఉపయోగపడతాయని అన్నారు. సంఘం ద్వారా చుట్టూ ప్రక్కల గ్రామాల పాఠశాలలకు కనీస సౌకర్యాలను కల్పించాలన్నారు. సంఘంలో గతంలో 8 వందల మంది సభ్యులు ఉండగా నేడు 14 వందల సంఖ్యకు చేరిందన్నారు. రూ.350 కోట్ల రూపాయలతో ఇంటర్నేషనల్ మార్కెట్ కట్టాలన్నదే సీఎం రేవంత్ ధ్యేయమన్నారు. సహకార సంఘాలను లాభాల బాటలో తీసుకెళ్లేందుకు పాలకవర్గ సభ్యులు కృషి చేయాలన్నారు. తుర్కయంజాల్ సహకార బ్యాంకును ఆదర్శ బ్యాంకుగా నిలిపేందుకు కృషి చేయాలన్నారు. రైతుల అభివృద్ధి,సంక్షేమమే ప్రభుత్వం యొక్క లక్ష్యం అన్నారు. గోదాములను రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులంతా ప్రభుత్వానికి అండగా నిలవాలన్నారు. అనంతరం పాలకవర్గ సభ్యులను ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి శాలువాలతో సత్కరించారు. అంతకుముందు ఎమ్మెల్యేకు పాలకవర్గ సభ్యులు జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూధన్ రెడ్డి, వైస్ చైర్మన్ కొత్త రాంరెడ్డి, రైతుబంధు జిల్లా మాజీ చైర్మన్, డైరెక్టర్ వంగేటి లక్ష్మారెడ్డి, డైరెక్టర్లు జక్క కృష్ణారెడ్డి, కొంద్రు స్వప్న శ్రీనివాస్, జిట్టా భార్గవి, సామ సంజీవరెడ్డి, చెక్క లక్ష్మమ్మ, నర్సింగ్ రావు, శీలం లక్ష్మమ్మ, చాపల యాదగిరి, మధుకర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, సీఈవో వై.రాందాస్, మాజీ కౌన్సిలర్లు, రైతులు, కాంగ్రెస్ నాయకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జడ్జీపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

- న్యాయమూర్తిని కించపరిచిన నిందితులను కఠినంగా శిక్షించాలి
- న్యాయవాదుల సంఘం అధ్యక్షులు అంజన్ రెడ్డి
- ఇబ్రహీంపట్నంలో విధులు బహిష్కరించిన న్యాయవాదులు




ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 14 ( నగరనిజం ) : న్యాయమూర్తిని కించపరిచిన నిందితులను కఠినంగా శిక్షించాలని న్యాయవాదుల సంఘం అధ్యక్షులు అంజన్ రెడ్డి డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా కోర్టు పరిధిలోని 9వ అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి పి.హరీషపై జరిగిన దాడికి నిరసనగా న్యాయవాదుల సంఘం ఫెడరేషన్ పిలుపు మేరకు శుక్రవారం ఇబ్రహీంపట్నంలో న్యాయవాదులు కోర్టు విధులు బహిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... న్యాయమూర్తిని కించపరిచిన నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు. వారిపై ఫోక్సో చట్టం కేసు నమోదు చేయాలన్నారు. రాజ్యాంగాన్ని అమలు పరుస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థకు రక్షణ కవచంలా ఉన్న న్యాయ్యవస్థపై జరుగుతున్న దాడులను ప్రతి ఒక్కరూ ఖండించాలన్నారు. న్యాయమూర్తులు, న్యాయవాదులపై తరుచూ జరుగుతున్న దాడులు ఆందోళనను కలిగిస్తున్నాయన్నారు. దాడులను అరికట్టాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉందన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. న్యాయవాదులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. న్యాయవాదుల రక్షణ చట్టాన్ని ప్రభుత్వం తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం ప్రధాన కార్యదర్శి మహేందర్, ఆటల కార్యదర్శి గణేష్, సభ్యులు జగన్, సీనియర్ న్యాయవాదులు సుధాకర్ రెడ్డి, రాములు, వేణుగోపాల్ రెడ్డి, జగన్, ముద్దం వెంకటేష్, వెంకట్ రెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, పాండు, కృష్ణ, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

- కాంగ్రెస్ వి పూర్తిగా మోసపూరిత హామీలు
- స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలి
- బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలి
- మోసపూరిత హామీలను ప్రజల్లో ఎండగట్టాలి
- బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ డైరెక్టర్ ఎండీ జానీపాష



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 14 (నగరనిజం) : ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ డైరెక్టర్ ఎండీ జానీపాష అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానివి అన్ని పూర్తిగా మోసపూరిత హామీలేనని ఆరోపించారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... రానున్న పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. కనీసం ప్రభుత్వం ఏడాదిలో ప్రజల కష్టాలను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. పథకాల, ధరఖాస్తులు పేరుతో హడావుడి చేయడం తప్ప 14 నెలల కాలంలో వారు చేసిందేమి లేదని ఎద్దేవా చేశారు. గత 14 నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి శూన్యమన్నారు. మాయమాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిలోనే దివాలా తీసిందని ఆరోపించారు. రైతు భరోసా నిలిచి పోయిందన్నారు. కాంగ్రెస్ మోసాలను అడుగడుగునా ప్రజల్లో ఎండగట్టాలని సూచించారు. రూ.2 లక్షల రుణమాఫీ పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. రానున్న స్థానిక ఎన్నికల్లో అత్యదిక సీట్లు బీఆర్ఎస్ కైవసం చేసుకోవాలని, అందుకు కార్యకర్తలు నడుంబిగించాలని అన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా అన్ని స్థానాల్లో గులాబీ జెండా ఎగరాలని, అందుకు కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల్లో పార్టీ టికెట్ కేటాయించిన వ్యక్తి గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభంజనం సృష్టించడం ఖాయమని ఆయన జోస్యం చెప్పారు.

# గిరిజనుల ఆరాధ్యదైవం సంత్ సేవాలాల్ మహారాజ్

- ప్రతి ఒక్కరూ సేవాలాల్ మహారాజ్ ఆశయ సాధనకు కృషి చేయాలి
- యాచారం మాజీ ఎంపీపీ వర్త్యవత్ రజిత రాజునాయక్
- బంజారా సోదరులందరికీ సేవాలాల్ మహారాజ్ శుభాకాంక్షలు



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 14 ( నగరనిజం ) : గిరిజనులకు దిశను చూపి, హైందవ ధర్మాన్ని చాటిన మహనీయుడు, దేశం గర్వించదగ్గ ఆధ్యాత్మికవేత్త శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ అని యాచారం మాజీ ఎంపీపీ, నందివనపర్తి మాజీ ఎంపీటీసీ వర్త్యవత్ రజిత రాజునాయక్ అన్నారు. గురువారం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా వారు బంజారా సోదరులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శుక్రవారం వారు ఒక ప్రకటనలో మాట్లాడుతూ... అడవిబిడ్డల ప్రత్యేకమైన ప్రకృతి, ఆరాధన, ఆధ్యాత్మిక దృక్పథం, సామాజిక సంస్కృతిక జీవన విధానాన్ని కాపాడడం కోసం సేవాలాల్ మహారాజ్ ఎంతో కృషి చేశారని తెలిపారు. ఆయన అనుసరించిన విధానాలు స్ఫూర్తి అడవి జాతులకు రక్షణ కవచంలా నిలిచాయన్నారు. గిరిజనులకు మార్గ నిర్దేశం చేసిన ఆయన చూపిన మార్గం నేటికీ ఆచరణీయమైనదని పేర్కొన్నారు. తరాలు యుగాలు మారినా ఆయన చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచి ఉంటాయని తెలిపారు. శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ను ఆదర్శంగా తీసుకొని గిరిజన బిడ్డలు అభివృద్ధిలో మరింత పురోగమించాలని పేర్కొన్నారు. సేవాలాల్ మహిమలు చాలా అద్భుతమైనవని కొనియాడారు. గిరిజనుల ఆరాధ్య దైవంగా ప్రతి ఏటా ఘనంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని తెలిపారు. సమాజ శ్రేయస్సు కోసం సంత్ సేవాలాల్ చూపించిన మార్గం ఆదర్శనీయ మన్నారు. గిరిజనులను రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని కోరారు. సంత్ సేవాలాల్ మహారాజ్ ఆశయ సాధన కోసం కృషి చేయాలని కోరారు. బంజారా, గిరిజన సోదరులందరికీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు.

# రెడీ టు సర్వ్ ఫౌండేషన్ లో ఘనంగా సినీ హీరో విజయ్ భాస్కర్ జన్మదిన వేడుకలు







వనస్థలిపురం/నగర నిజం బతుకమ్మ సినిమా హీరో విజయ భాస్కర్ జన్మదిన వేడుకలు వనస్థలిపురం లోని రెడీ టు సర్వ్ ఫౌండేషన్ లో వృద్ధుల నడుమ ఎంతో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విజయ్ భాస్కర్ వృద్ధుల నడుమ కేక్ కట్ చేయించి పదివేల రూపాయలు ఫౌండేషన్ కు విరాళంగా అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. జీవితంలో ప్రతి ఒక్కరు సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని కోరారు. ఎక్కడెక్కడో బయట పుట్టినరోజు వేడుకలు చేసుకొని డబ్బులు వృధా చేసుకోకుండా మీ దగ్గరలో ఉన్న అనాధ ఆశ్రమాలలో వృద్ధాశ్రమాలలో చేసుకోవాలని సూచించారు. అనంతరం ఫౌండేషన్ సభ్యులు, శ్రేయోభిలాషులు, వృద్ధులు విజయభాస్కర్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోని నిండు నూరేళ్లతో ఆయురారోగ్యాలతో జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపకులు పెద్ది శంకర్, హయత్ నగర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు భాస్కర్ సాగర్, తిన్నంత భోజనం నిర్వాహకులు గాంధీ మిరియాల, ఉప్పుల ఉపేందర్ రెడ్డి,ప్రకాష్, సారిక తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పుల్వామా అమరులకు కొవ్వొత్తులతో నివాళి : డా.వై. రాజ్ కుమార్







నాగోల్/నగర నిజం : 2019లో పుల్వామా దుర్ఘటనలో అమరులైన సిఆర్పిఎఫ్ జవాన్లకి కొవ్వొత్తులతో బిజెపి నగర కార్యవర్గ సభ్యులు డా.వై.రాజ్ కుమార్ శనివారం నాడు నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆర్మీ జవాన్ వెంకటేశ్వర్లును సన్మానించడం గర్వకారణమని వై. రాజ్ కుమార్ అన్నారు. బిజెపి మహిళా నాయకురాలు కే. పద్మా రెడ్డి మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలు అర్పిస్తున్న వీర జవాన్లకు పాదాభివందనమని, వారి రక్షణతోనే భారతదేశం సురక్షితమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు చంద్రశేఖర్ ఆజాద్, రాము గౌడ్, కన్నా యాదవ్, శంకర్ సింగ్, ఓం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE